## భూ మాఫియా..ఆరాచకం

**అదిలాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఇప్పల్ నవేగామ్ గ్రామంలో భూ మాఫియా రెచ్చిపోతోంది. గ్రామానికి చెందిన వందకు పైగా కుటుంబాలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నాయి. తమ భూమి, ఇళ్లను ఖాళీ చేయాలంటూ ముగ్గురు వ్యక్తులు రెండు సంవత్సరాలుగా నిరంతరం బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గ్రామీణులు స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ)ని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఆసిఫాబాద్ మండలానికి చెందిన శ్రీనివాస్, చరణ్ దాస్, మనోజ్ అనే ముగ్గురు వ్యక్తులు ఇప్పల్ నవేగామ్ గ్రామానికి చెందిన భూమి తమదేనని, తమ పేరున పట్టా ఉందని గ్రామస్తులతో ఇళ్లను ఖాళీ చేయాలంటూ బెదిరిస్తున్నారు. గ్రామంలో సుమారు 100 కుటుంబాలు నివసిస్తున్నారు.



ప్రభాత
www.suryaa.news
# సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక
వేల రూ.5/ - పేజీలు : 8 గురువారం 29 మే 2025 సంపుటి: 01, సంచిక : 25




విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# రైతన్నలకు మద్దతు

## ఖరీఫ్‌లో 14 పంటలకు కనీస మద్దతు ధర పెంపు




- వరిధాన్యం క్వింటాల్‌పై రూ. 69
- జొన్నలపై రూ. 328, కందులపై రూ. 450, పత్తిపై రూ. 589
- ఎంఎస్పీ కోసం రూ. 2.70 లక్షల కోట్ల కేటాయింపులు
- కేంద్ర కేబినెట్ కమిటీ కీలక నిర్ణయం
- కేంద్ర వ్యవసాయ శాఖ సిఫార్సులకు ఆమోదం

సూర్య న్యూఢిల్లీ

రైతన్నలకు శుభవార్త. 2025–26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర(ఎంఎస్పీ) పెంచుతూ కేంద్ర మంత్రి వర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ చేసిన సిఫార్సులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో బుధవారం జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఆమోదం తెలిపారు. గత సంవత్సరం కంటే వరిధాన్యంపై ఎంఎస్పీని క్వింటాల్‌కు 3 శాతం, తృణధాన్యాలపై 5.9 శాతం, నూనె గింజలపై 9 శాతం పెంచారు. ఈసారి నైరుతి రుతుపవనాలు ముందుగానే రావడం, ఇప్పటికే వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో ఖరీఫ్‌లో పంటల - మిగతా3లో



## రాబోయే ఐదేళ్లూ భగభగలే!

- పెరుగనున్న ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు
- 1850–1900 సగటు కంటే 1.5 డిగ్రీలకుపైగా అధికంగా నమోదయ్యే అవకాశం
- 2025–2029లో కనీసం ఒక అత్యధిక వేడి సంవత్సరం
- ప్రపంచ వాతావరణ సంస్థ నివేదిక
- ఆచరణకు దూరంగా పారిస్ వాతావరణ సదస్సు లక్ష్యాలు

3

## నోటిఫికేషన్లు వేయకుండా

# కాలయాపన




- గ్రూప్–1 అభ్యర్థులకు అన్యాయం చేశారు
- నియామక పత్రాలు ఇద్దామనుకునేలోపు కోర్టుల్లో కేసులు వేసి.. వారి నోటికాడ కూడు లాగేశారు
- వారిని నిలదీయండి
- సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానంలో సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- పదేళ్లు అధికారంలో ఉన్నవారు వారి కుటుంబ సభ్యుల ఉద్యోగాలకే ప్రాధాన్యమిచ్చారని వ్యాఖ్య

సూర్య హైదరాబాద్

పదేళ్లు అధికారంలో ఉన్నవారు ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయకుండా వారి కుటుంబ సభ్యుల ఉద్యోగాలకే ప్రాధాన్యమిచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఎంపీగా ఓడిపోయిన ఆరు నెలలకే ఎమ్మెల్సీ ఉద్యోగం ఇచ్చారని, గ్రూప్–1, 2, డీఎస్సీ నోటిఫికేషన్లు వేయకుండా కాలయాపన చేశారని విమర్శించారు. తాము అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలను ఇచ్చామని, ప్రైవేటు, కార్పొరేటు సంస్థల్లో లక్షమందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. కిందటి సంవత్సరం ఎస్సీ గురుకుల విద్యాలయాల్లో చదివి ప్రఖ్యాత విద్యాసంస్థల్లో - మిగతా2లో



## ఒక్క చేత్తో చప్పట్లు కొట్టలేం

- సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- రేప్ కేసులో యువకుడికి మధ్యంతర బెయిల్
- అతడిని అరెస్టు చేసి, జైల్లో పెట్టి తొమ్మిది నెలలు గడుస్తున్నా పోలీసులు అభియోగాలు నమోదు చేయలేదు

3



## హైకోర్టు సీజేగా జస్టిస్ ఎ.కె.సింగ్

- త్రిపుర నుంచి బదిలీ
- ఆయన స్థానంలో జస్టిస్ ఎం.ఎస్. రామచంద్రరావు
- మద్రాస్ హైకోర్టుకు తెలంగాణ నుంచి జస్టిస్ టి.వినోద్‌కుమార్
- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు

2


# వేడుకగా బ్యూటీ విత్ చారిటీ

- మిస్ వరల్డ్ వేదికపై వినూత్న కార్యక్రమం
- 200 మంది అనాథ పిల్లల కోసం 'హార్ట్ ఆఫ్ గోల్డ్'ఈవెంట్
- రూ.2 కోట్ల చెక్కు, పిల్లలకు 200 కిట్లు అందజేసిన దాతలు
- పిల్లలతో ఆడి, పాడిన సుందరీమణులు.. సెల్ఫీలు, వీడియోలు

3



# రాష్ట్రమంతా నైరుతి!



- తెలంగాణలో చురుకుగా కదులుతున్న రుతుపవనాలు
- జూన్‌లో 111 శాతం వర్షపాతం నమోదు కావచ్చున్న వాతావరణ శాఖ
- రానున్న మూడు రోజులు పలుచోట్ల మోస్తరు వానలు
- ఐదు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

2

## కేసీఆర్ 'కాళేశ్వరం' కసరత్తు

- జూన్ 5న విచారణ కమిషన్ ముందుకు బీఆర్ఎస్ అధినేత
- కమిషన్ ముందు హాజరు కానున్న నేపథ్యంలో అక్కడ వినిపించాల్సిన వాదనలు, ఇవ్వాల్సిన వివరణపై వారు చర్చించినట్లు సమాచారం.
- ఎన్‌డీఎస్‌ఏ నివేదికలో లోపాలపైనా చర్చ



సూర్య హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు జూన్ 5న హాజరు కావాలని నిర్ణయించుకున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు.. ఆ మేరకు కసరత్తు ప్రారంభించారు. బుధవారం కేసీఆర్ ఎర్రవల్లి నివాసంలో ఆయనతో - మిగతా2లో

## దండుకునేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

కమీషన్లు దంచడం కాంగ్రెస్‌కే చెల్లింది: హరీశ్‌రావు

2

## అందరి అభిప్రాయాలు

# తీసుకోండి



- పథకాల అమలుకు ముందు చర్చ జరిగాక శ్రీకారం చుట్టాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన విందులో మంత్రుల సూచన
- రాష్ట్ర రాజకీయాలపై మంత్రుల పిచ్చాపాటి
- హాజరైన రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్

సూర్య హైదరాబాద్

కేబినెట్ సహచరులకు సీఎం రేవంత్‌రెడ్డి విందు ఇచ్చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రేవంత్ మంత్రులకు విందు ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి. గురువారం నుంచి మంత్రుల జిల్లాల పర్యటన, ఈ నెల 30న మరోమారు ఢిల్లీ పర్యటన, మంత్రివర్గ విస్తరణ జరుగుతుందన్న ఊహాగానాలు, రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహణ నేపథ్యంతోపాటు రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అందుబాటులో ఉండటంతో బుధవారం సాయంత్రం తన నివాసంలో రేవంత్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై మంత్రులు ఇష్టాగోష్టి మాట్లాడుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వంచేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల - మిగతా2లో

# నోటిఫికేషన్లు వేయకుండా కాలయాపన

-మొదటిపేజీ తరువాయి

ఇంజినీరింగ్, మెడికల్ తదితర విభాగాల్లో సీట్లు పొందిన విద్యార్థులకు బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ముఖ్యమంత్రి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. "అప్పటి ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు ప్రకటించండని నిరుద్యోగులు ఆందోళన చేస్తే వివిధ స్కీముల ద్వారా రుణాలిస్తాం. తీసుకోండంటూ సలహా ఇచ్చారు. డిగ్రీలు, పీజీలు పూర్తి చేసిన వారు చెప్పులు కుట్టాలా? చేపలు పట్టాలా? ఎస్టీ యువకులను పందులను పెంచండంటూ సలహాలిచ్చారు. గ్రూప్-1కు ఎంపికైన వారికి నియామక పత్రాలు ఇద్దామనుకునేలోపు నోటికాడ కూడు లాగేసినట్టు కోర్టుల్లో కేసులు వేయించారు. వారిని నిలదీయండి. వరుసగా ఉద్యోగాల నోటిఫికేషన్లను విడుదల చేస్తే అభ్యర్థులు పరీక్షలు రాస్తారు. ఉద్యోగాలు రానివారు ప్రత్యామ్నాయాలను ఎంచుకుంటారు. నోటిఫికేషన్లతో మభ్యపెడితే వారి సమయం వృథా అవుతుంది.. వయస్సు పెరుగుతుంది.. సమయం వృథా కాకుండా ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు చేపట్టాం" అని సీఎం వివరించారు.

**ఆకర్షణలవైపు మళ్లొద్దు...పదేళ్లు కష్టపడండి**

"జీవితంలో మీరు తొలిమెట్టు ఎక్కుతున్నారు. చదువుకోకుండా పక్కదారి పట్టించే ప్రలోభాలుంటాయి. వాటికి లోనుకాకుండా కష్టపడి కెరీర్‌లో రాణించండి. పదేళ్లు గట్టిగా నిలబడితే చాలు. ఇంజినీర్లు, డాక్టర్లు, ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లు, ఐఎఫ్ఎస్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులవుతారు. ఆకర్షణల్లో పడితే అంతే.. జీవితాంతం మీరు, మీ తల్లిదండ్రులు బాధపడతారు. కష్టపడండి.. మీలో అపారమైన ప్రతిభ, ఆత్మవిశ్వాసాలున్నాయి" అని సీఎం అన్నారు. ఎస్సీలు, బీసీలు, మైనార్టీలకు వేర్వేరు గురుకులాలకు బదులుగా... ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. "సమీకృత గురుకుల పాఠశాలల పేరుతో రూ.25 వేల కోట్లు వృథా చేస్తున్నారంటూ ఓ రాజకీయ పార్టీకి చెందిన పత్రిక విమర్శలు చేసింది. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వారు సంక్షేమాన్ని చిన్నచూపు చూశారు. ఇప్పుడు మేము సంక్షేమాన్ని మరో స్థాయికి తీసుకెళుతున్నాం" అని సీఎం రేవంత్ వివరించారు.

హైదరాబాద్ బంజారాహిల్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సీ గురుకులాలలో చదివి, ఎన్ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, సర్టిఫికెట్లు అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో మందుల సామేల్, బక్కి వెంకటయ్య, కడియం కావ్య, పొన్నం ప్రభాకర్, గడ్డం ప్రసాద్, భట్టి విక్రమార్క, షబ్బీర్ అలీ, నాగరాజు, కాలె యాదయ్య, అడ్లూరి లక్ష్మణ్, వంశీకృష్ణ, కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు

**ఇంజినీర్లు, వైద్యులు, సివిల్ సర్వెంట్లు..**

"ఎస్సీ గురుకులాల్లో చదువుకున్న పిల్లలు ఐఐటీలు, ఎన్‌టీఐలు, వైద్యకళాశాలల్లో ప్రవేశాలు పొంది ఇంజినీర్లు, వైద్యులుగా వృత్తిని ఎంచుకోవడం సంతోషంగా ఉంది. కొందరు సివిల్స్‌కు సిద్ధమవుతున్నారు. వృత్తి, ఉద్యోగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకుని రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములవ్వండి. మీరు దేశ, విదేశాల్లో ఎక్కడున్నా మీ గ్రామాల వారు, మీ తల్లిదండ్రులు ఎప్పటికీ మిమ్మల్ని మర్చిపోరు. విద్యకున్నంత శక్తి అది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చదువు, ప్రతిభ కారణంగానే రాజ్యాంగ నిర్మాతగా ఎదిగారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీలు కడియం కావ్య, డాక్టర్ మల్లు రవిలు వారి కులం కారణంగా ఆ పదవుల్లోకి రాలేదు. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన ప్రతిభతోనే ఆర్థికశాఖను సులువుగా నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి చదువే ఏకైక మార్గమంటూ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి వినూత్న విధానాలను ప్రతిపాదిస్తున్నారు. వీరితో పాటు మరెందరినో స్ఫూర్తిగా తీసుకుని ఆకాశమే హద్దుగా ఎదగండి" అని సీఎం రేవంత్ ఉద్బోధించారు.

**గత ప్రభుత్వంలో వసతి గృహాలంటే ఫంక్షన్‌హాళ్లు, రైసు మిల్లులే: భట్టి**

"బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం కృషి చేశామంటూ గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంది.. పదుల సంఖ్యలో సంక్షేమ గృహాలను ప్రారంభించామంటూ ఘనంగా ప్రకటించింది. సంక్షేమ వసతిగృహాలను ఫంక్షన్ హాళ్లు, రైసు మిల్లులు, మూతపడిన ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేశారు. మేం రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి రూ.40,232 కోట్లు కేటాయించాం. ఇవేమీ గత పాలకులకు అర్థం కావు. రూ.7.5 లక్షల కోట్ల అప్పులు చేయడమే వారికి తెలుసు" అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య, వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు జి.వినోద్, కాలె యాదయ్య, వంశీకృష్ణ, మందుల సామేల్, నాగరాజు, కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, విప్ అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి(ఎస్సీ అభివృద్ధి) ఎన్.శ్రీధర్, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంతా నైరుతి!

హైదరాబాద్

నైరుతి రుతుపవనాలు అత్యంత చురుకుగా కదులుతున్నాయి. ఈనెల 26న రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించగా... బుధవారం సాయంత్రానికి తెలంగాణ అంతటా విస్తరించినట్లు వాతావరణ శాఖ తెలిపింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించిన నాలుగు నుంచి ఆరు రోజుల వ్యవధిలో రాష్ట్ర భూభాగం అంతటా విస్తరించేవి. కానీ ఈసారి కేవలం రెండున్నర రోజుల వ్యవధిలోనే విస్తరించడం గమనార్హం. ప్రస్తుతం రుతుపవనాల కదలికలు చురుకుగా ఉండటంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రానున్న మూడు రోజులు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు... కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదు కావొచ్చని వాతావరణ శాఖ సూచించింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించిన వాతావరణ శాఖ... ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

**జూన్ నెలలో విస్తారంగా వర్షాలు...**

కాగా, జూన్ నెలలో రుతుపవనాల గమనానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయి. దీంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనాలు విడుదల చేసింది. నైరుతి సీజన్‌లో జూన్ నెలలో రాష్ట్రంలో కురవాల్సిన సాధారణ వర్షపాతం 12.94 సెంటీమీటర్లు. ఐఎండీ అంచనాల ప్రకారం జూన్ నెలలో సాధారణం కంటే అధికంగా వర్షాలు కురుస్తాయని.. సగటున 111 శాతం వర్షపాతం నమోదు కావొచ్చని వివరించింది. గతేడాది జూన్ నెలలో 15.9 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సాధారణంకంటే 23 శాతం అధికంగా వర్షపాతం నమోదు కాగా... ఈసారి అంతకుమించి వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బుధవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. అత్యధికంగా నారాయణపేట జిల్లా ఉట్కూర్‌లో 4.88 సెంటీమీటర్ల వర్షం కురిసింది. అదేవిధంగా వికారాబాద్ జిల్లా బషీరాబాద్‌లో 3.0 సెంటీమీటర్లు, సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 2.75 సెంటీమీటర్లు, నల్లగొండ జిల్లా గుండ్లపల్లెలో 2.28 సెంటీమీటర్లు, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో 2 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

## కేసీఆర్ 'కాళేశ్వరం' కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

మాజీ మంత్రి హరీశ్‌రావు సుదీర్ఘంగా భేటీ అయ్యారు. మరో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. జూన్ 5న కేసీఆర్, 9న హరీశ్‌రావు కమిషన్ ముందు హాజరు కానున్న నేపథ్యంలో అక్కడ వినిపించాల్సిన వాదనలు, ఇవ్వాల్సిన వివరణపై వారు చర్చించినట్లు సమాచారం. కమిషన్ ఏర్పాటు నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణ తీరుతెన్నులను కేసీఆర్ సమీక్షించినట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు అందులో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్‌కు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు క్రోడీకరించి నివేదిక సిద్ధం చేయాలని సూచించినట్లు సమాచారం. కాగా ఇందుకు సంబంధించి కొందరు సాగునీటి రంగ నిపుణులు, సాంకేతిక నిపుణుల నుంచి కూడా వివరాలు కోరినట్లు తెలిసింది.

**ఎన్‌డీఎస్ఏ నివేదికలో లోపాలపైనా చర్చ**

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) ఇచ్చిన నివేదిక అశాస్త్రీయంగా ఉందని నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ చేసిన ప్రకటనపైనా ఈ భేటీలో లోతుగా చర్చించినట్లు తెలిసింది. ఎన్‌డీఎస్ఏ నివేదికలోని డొల్లతనాన్ని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించినట్లు సమాచారం. కమిషన్‌కు అరకొర సమాచారం ఇవ్వకుండా పూర్తి స్థాయి ఆధారాలతో వివరణ ఇవ్వాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలిసింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు సంబంధించి గోదావరి నదుల విషయంలో పాలకులు చూపిన నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాలని భావిస్తున్నట్లు తెలిసింది.


కాగా తాము అన్ని విషయాలు వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కూడా కమిషన్‌ను కోరాలని బీఆర్ఎస్ భావిస్తోంది. రాజకీయ దురుద్దేశంతో విచారణ కమిషన్ ఏర్పాటు చేశారని మొదట్నుంచీ పేర్కొంటున్న నేపథ్యంలో.. తమ వాదన వినిపించేందుకు తగినంత సమయం ఇవ్వకపోతే అనుసరించాల్సిన వైఖరిపైనా సమావేశంలో చర్చించినట్లు తెలిసింది.

**నేడో రేపో పీపీ ప్రజెంటేషన్!**

విచారణ కమిషన్ ఎదుట హాజరవడానికి ముందే మీడియాకు కాళేశ్వరం ప్రాజెక్టు పూర్వాపరాలు, స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని హరీశ్‌రావును కేసీఆర్ ఆదేశించినట్లు తెలిసింది. ఈ మేరకు అవసరమైన సమాచారాన్ని క్రోడీకరించే పనిలో హరీశ్ ఉన్నట్లు సమాచారం. కాగా ఒకటీ రెండు రోజుల్లోనే పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు సంబంధించిన తేదీని బీఆర్ఎస్ ప్రకటించే అవకాశముంది.

## సీఎం రేవంత్ రైతులకు క్షమాపణ చెప్పాలి

హైదరాబాద్



కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్ విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) చేసిన వాదనలు తప్పులతడక అని తేలిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు తరహాలో మేడిగడ్డ బరాజ్‌ను పునరుద్ధరించాలన్నారు. నాణ్యత లేనిది కాళేశ్వరం ప్రాజెక్టులో కాదని, కాయిుగ్రెస్, బీజేపీలే చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని ఆయుున మండిపడ్డారు. కనీస నాణ్యత పరీక్షలు చేయకుండా, శాస్త్రీయడేటాను సేకరించకుండా ఎన్‌డీఎస్ఏ రూపొందించిన నివేుదికను ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ తిరస్కరించడుమే దీనికి సాక్ష్యమని పేర్కొన్నారు. లండన్ పర్యటనలో ఉన్న కేటీఆర్ ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశుారు. బీఆర్ఎస్‌ను బదనాం చేసేందుకు, పార్టీని దెబ్బతీసేందుకు ఎన్‌డీఎస్ఏ ఈ నివేదిక ఇచ్చిందని మండిపడ్డారు.

**ఎన్‌డీఎస్ఏ నివేదిక బూటకం**

ఎల్అండ్‌టీ తాజా ప్రకటనతో మేడిగడ్డ బరాజ్‌పై ఎన్‌డీుఎస్ుఏ ఇచ్చిన నివేదిక బూటకమని బయట పడిందని కేటీఆర్ అన్నారు. ఊహాజనితమైన నివేదికను క్రూర రాజకీయ ఎజెయిడాుతో కాంగ్రెస్, బీజేపీ కేంద్ర కార్యాలయాల్లో తయారు చేశారని మండిపడ్డారు. పనికిరాని ఆ నివేదిక తమకు ప్రామాణికమని సీఎం రేవంత్ చెప్పడం ప్రభుత్వ అసమర్థ, దివాలాకోరు విధానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. రేవంత్ నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంట ఎండి, 500మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండా ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన నివేదికను ఎల్అండ్‌టీ పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు.

**ఏ మూలకు వెళ్లినా కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత**

తెలంగాణలో ఏ మూలకు వెళ్లినా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని కేటీఆర్ అన్నారు. లండన్ పర్యటనలో ఉన్న ఆయన బీఆర్ఎస్‌కు చెందిన ఎన్ఆర్ఐ నేతలతో సమావేశమయ్యారు. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లోనూ పార్టీ రజతోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. అలాగే అమెరికాలోని డాలస్ నగరంలో జూన్ 1వ తేదీన సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇదే క్రమంలో త్వరలో యూకేలోను సంబరాలు నిర్వహిస్తామని, ఈ సంబరాలకు స్వయంగా తాను హాజరు కావడంతో పాటు పార్టీ సీనియర్ నేతలు, తెలంగాణ కళాకారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు వస్తారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న దోపిడీ, అరాచకాలు, ప్రజలపై వేధింపులను బాగా ఎండగడుతున్నారని యూకే ఎన్ఆర్ఐ నేతలను కేటీఆర్ ప్రశంసించారు. ఇంగ్లండ్‌లో ఉన్న సోషల్ మీడియా వారియర్స్‌పై కూడా అక్రమ కేసులు పెట్టినా ఎక్కడా తగ్గకుండా రేవంత్ ప్రభుత్వ దాష్టీకాలను ప్రశ్నిస్తున్నారన్నారు. అలాగే తెలంగాణ ప్రగతికి బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేయాలని వారికి విజ్ఞప్తి చేశారు.

**అనిల్ కూర్మాచలంకు పరామర్శ**

గుండెకు సంబంధించిన అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేయించుకుని లండన్‌లో కోలుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు, ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ అనిల్ కూర్మాచలంను కేటీఆర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్యస్థితిపై వాకబు చేశారు.

## హైకోర్టు సీజేగా జస్టిస్ ఎ.కె.సింగ్

ఢిల్లీ

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్(ఎ.కె.సింగ్)ను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న ఆయనను తెలంగాణకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. కొలీజియం ఈ నెల 26న నిర్వహించిన తొలి సమావేశంలోనే మొత్తం 34 మంది న్యాయమూర్తులపై నిర్ణయం తీసుకొంది. జస్టిస్ అపరేష్ కుమార్ మాతృ హైకోర్టు ఝార?ండ్. తెలంగాణ హైకోర్టు పూర్వ సీజే జస్టిస్ ఆలోక్ అరాధే ఈ ఏడాది జనవరిలో బాంబే హైకోర్టుకు బదిలీ కావడంతో ఆ స్థానాన్ని జస్టిస్ అపరేష్ కుమార్‌తో భర్తీ చేయనున్నారు. 1965 జులై 7న డాక్టర్ రామ్‌గోపాల్‌సింగ్, డాక్టర్ శ్రద్ధాసింగ్ దంపతుల కుమారుడు జస్టిస్ అపరేష్ కుమార్. ఆయన కుటుంబంలోని పలువురు న్యాయవ్యవస్థలో పనిచేసిన వారే. ఆయన తల్లి వైపు ముత్తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు 6వ ప్రధాన న్యాయమూర్తిగా... తాత శంభూప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా... మామలు జస్టిస్ బిశ్వేశ్వర్‌ప్రసాద్ సింగ్ 2001-07 మధ్య, జస్టిస్ శివకీర్తిసింగ్ 2013-16 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా సేవలందించారు. జస్టిస్ అపరేష్ కుమార్ దిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, ఎల్ఎల్‌బీ డిగ్రీ తీసుకున్నారు. 1990లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొని 2000 వరకు పట్నా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 2001 నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకూ ఝార?ండ్ హైకోర్టులో న్యాయవాద వృత్తిని కొనసాగించారు. రాజ్యాంగం, సివిల్, క్రిమినల్, సర్వీస్, ఆర్బిట్రేషన్, లేబర్ కేసుల్లో న్యాయవాదిగా విశేషానుభవం గడించారు. 2012 జనవరి 24న ఝార?ండ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2014 జనవరి 16న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2022 డిసెంబరు 20 నుంచి 2023 ఫిబ్రవరి 19 వరకు ఝార?ండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. 2023 ఏప్రిల్ 17న పదోన్నతిపై త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఇప్పుడు తెలంగాణ హైకోర్టు సీజేగా రానున్నారు.

**జస్టిస్ రామచంద్రరావు తండ్రి, తాత కూడా న్యాయమూర్తులే**

ఝార?ండ్ హైకోర్టు సీజే జస్టిస్ ఎం.ఎస్.రామచంద్రరావును త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పంపాలని కొలీజియం సిఫార్సు చేసింది. 1966 ఆగస్టు 7న హైదరాబాద్‌లో జన్మించిన జస్టిస్ రామచంద్రరావు 1989లో ఉస్మానియా నుంచి ఎల్ఎల్‌బీ డిగ్రీ పొందారు. అదే సంవత్సరం న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. 1991లో యూకేలోని కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్ఎం పట్టా అందుకున్నారు. 2012 జూన్ 29న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2013 డిసెంబరు 4న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2021 ఆగస్టు 31న తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2021 అక్టోబరు 12న పంజాబ్-హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. అక్కడి నుంచి పదోన్నతిపై 2023 మే 30న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. తర్వాత బదిలీపై 2024 సెప్టెంబరు 25న ఝార?ండ్ సీజేగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు త్రిపుర సీజేగా బదిలీ చేస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. జస్టిస్ రామచంద్రరావు తండ్రి జస్టిస్ ఎం.ఎస్.జగన్నాథరావు 1997-2000 మధ్యలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, లా కమిషన్ ఛైర్మన్‌గా సేవలందించారు. తాత జస్టిస్ ఎం.ఎస్. రామచంద్రరావు 1960 నుంచి 1961 వరకు ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు.

**సీనియారిటీ పరంగా జస్టిస్ టి.వినోద్‌కుమార్‌ది తెలంగాణ హైకోర్టులో 5వ స్థానం**

పట్నా, కర్ణాటక హైకోర్టుల్లో పనిచేస్తున్న జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ కన్నెగంటి లలిత, జస్టిస్ సి.సుమలతలను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని నిర్ణయించిన సుప్రీంకోర్టు కొలీజియం తాజాగా తెలంగాణ హైకోర్టులో సేవలందిస్తున్న జస్టిస్ తడకమళ్ల వినోద్‌కుమార్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఆయన 2019 ఆగస్టు 26న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో సీనియారిటీ పరంగా ఆయన 5వ స్థానంలో ఉన్నారు.

## అందరి అభిప్రాయాలు తీసుకోండి

-మొదటిపేజీ తరువాయి

అమలుకు ముందుగా చేయాల్సిన కసరత్తు గురించి మంత్రులు మాట్లాడుకున్నట్లు తెలిసింది. పథకం అమలుకుముందే అందరితో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకుంటే మంచిదని, ఫలానా పథకం అమలు చేసే అవకాశం ఉందన్న ఫీలర్‌ను ముందుగా ప్రజల్లోకి పంపి.. విస్తృత చర్చ జరిగిన తర్వాత శ్రీకారం చుడితే బాగుంటుందని మంత్రులు సూచించినట్లు తెలిసింది. అటు పార్టీ, ఇటు ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని, భవిష్యత్తులో కలిసికట్టుగా ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్‌లను ఎదుర్కోవాలనే అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతోపాటు ఆర్థికపరమైన అంశాల విషయంలో మంత్రులందరూ ఆచితూచి మాట్లాడాలని, ఆర్థిక పరిస్థితులను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. జిల్లాల పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క మినహా హైదరాబాద్‌లో ఉన్న అందరు మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విందుకు హాజరయ్యారు. ఆపరేషన్ సిందూర్ హడావిడి విరమణ నేపథ్యంలో ప్రధాని మోదీకి తగ్గిన గ్రాఫ్, రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, మాదిగ ఎమ్మెల్యేల డిమాండ్, పార్లమెంటు నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులతో మీనాక్షి నటరాజన్ ముఖాముఖి సమావేశంలో భాగంగా వచ్చిన అంశాలు, బీఆర్ఎస్ పంచాయతీ ఎపిసోడ్, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం వంటి అంశాలపై మంత్రులు తమ తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిసింది.

**రెండు రోజులు జిల్లాల్లో మంత్రులు**

రాష్ట్ర మంత్రివర్గం గురువారం నుంచి రెండు రోజులపాటు జిల్లాల్లోనే ఉండనుంది. ఈ నెల 29, 30 తేదీల్లో జిల్లాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించాలన్న సీఎం ఆదేశాల మేరకు మంత్రులు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ అంశంపై కూడా విందు సమావేశంలో చర్చకు వచ్చిందని, జిల్లాల్లో జరిగే సమీక్షలకు సంబంధించి జూన్ ఒకటికల్లా తనకు నివేదిక ఇవ్వాలని సీఎం మంత్రులను ఆదేశించినట్లు సమాచారం.

## దండుకునేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

హైదరాబాద్



అడ్డగోలుగా రూ.వేల కోట్లు దండుకునేందుకే.. కాంగ్రెస్ సర్కారు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల పేరిట నాటకమాడుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. 'జలయజ్ఞం నుంచి రెసిడెన్షియల్ స్కూళ్ల వరకు అంచనాలను పెంచడం, కమీషన్లు దంచడం. ఇదే కదా కాంగ్రెస్ మార్కు ప్రజాపాలన?' అంటూ బుధవారం ఎక్స్ వేదికగా ఆయన ఎద్దేవా చేశారు. '20 స్కూళ్ల నిర్మాణానికి రూ.4వేల కోట్లతో పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ జీవో ఇచ్చారు. అంటే ఒక్కో స్కూల్ అంచనాలను మూడు రెట్లు పెంచేశారు'అని మండిపడ్డారు. ఆకలిని తీర్చే రైతన్న వడ్లకుప్ప మీదే ఆవిరై పోవాల్సి వస్తోందని హరీశ్ మరో పోస్టులో ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ రైతు హంతక ప్రభుత్వమని విమర్శిస్తూ అన్నదాతల నిరసనల ఫొటోలను పంచుకున్నారు.

# రాబోయే ఐదేళ్లూ భగభగలే!



న్యూఢిల్లీ/వాషింగ్టన్

కర్బన ఉద్గారాలు, వాతావరణ మార్పుల ధాటికి భూగోళంపై ఉష్ణోగ్రతలు నానాటికీ పెరిగిపోతున్నాయి. వాతవరణ మార్పులను కట్టడి చేసేందుకు చేపడుతున్న చర్యలేవీ ఆశించిన ఫలితాలిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. ఉష్ణోగ్రతల పెరుగుదలను పారిశ్రామికవిప్లవం కంటే ముందున్న స్థాయికి తగ్గించాలన్న లక్ష్యాలు నెరవేరడం లేదు. అభివృద్ధి చెందిన, పారిశ్రామిక దేశాల నిర్వాకం వల్ల ఈ లక్ష్యాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగోళం మరింత వేడెక్కడం ఖాయమని ప్రపంచ వాతావరణ సంస్థ(డబ్ల్యూఎంఓ)తోపాటు యునైటెడ్ కింగ్‌డమ్ వాతావరణ కార్యాలయం హెచ్చరించాయి. ఈ మేరకు బుధవారం ఒక నివేదిక విడుదల చేశాయి. ఉష్ణోగ్రతలు పారిశ్రామిక యుగానికి ముందున్న ఉష్ణోగ్రతల కంటే 2025 నుంచి 2029 వరకు ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీల సెల్సియస్‌కుపైగా అధికంగా నమోదు కావడానికి 70 శాతం అవకాశాలు ఉన్నాయని డబ్ల్యూఎంఓ తేల్చిచెప్పింది. రాబోయే ఐదేళ్లలో కనీసం ఒక సంవత్సరం అత్యధిక వేడి కలిగిన సంవత్సరంగా రికార్డుకు ఎక్కడానికి 80 శాతం అవకాశాలు ఉన్నట్లు స్పష్టంచేసింది. 2024 సంవత్సరం అత్యధిక వేడి సంవత్సరంగా రికార్డుకెక్కింది. రాబోయే ఐదేళ్లలో ఈ రికార్డు బద్దలు కానున్నట్లు డబ్ల్యూఎంఓ అంచనా వేసింది. 1850%–%1900 నాటి సగటు ఉష్ణోగ్రతల కంటే 2024లో 1.5 డిగ్రీలకుపైగా అధిక ఉష్ణోగ్రత నమోదయ్యింది.

ప్రపంచ ఉష్ణోగ్రతల పెరుగుదలను 1.5 డిగ్రీలకు పరిమితం చేయాలని 2015లో జరిగిన పారిస్ వాతావరణ సదస్సులో లక్ష్యంగా నిర్దేశించారు. ఇందుకు ప్రపంచ దేశాలు అంగీకారం తెలిపాయి. 2031%–%2035కు సంబంధించిన జాతీయ వా తావరణ ప్రణాళికలను దేశాలు ఈ ఏడాది ఐక్యరాజ్యసమితికి సమర్పించాల్సి ఉంది. 1850%–%1900 నాటి సగటు ఉష్ణోగ్రతలతో పోలిస్తే 2025 నుంచి 2029 దాకా ప్రపంచ ఉపరితల సగటు ఉష్ణోగ్రతలు ప్రతిఏటా 1.2 డిగ్రీల నుంచి 1.9 డిగ్రీల చొప్పున పెరుగుతాయని డబ్ల్యూఎంఓ నివేదిక తెలియజేసింది. 1850%–%1900 నాటి సగటు ఉష్ణోగ్రతల కంటే 2025 నుంచి 2029లో కనీసం ఒక సంవత్సరంలో ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీల సెల్సియస్(2.7 డిగ్రీల ఫారెన్‌హీట్) అధికంగా నమోదయ్యే అవకాశం 86 శాతం ఉన్నట్లు పేర్కొంది. ఉష్ణోగ్రతల పెరుగుదల వల్ల ఎన్నెన్నో ప్రతికూల ప్రభావాలు ఉంటాయని డబ్ల్యూఎంఓ డిప్యూటీ సెక్రెటరీ జనరల్ కో బారెట్ చెప్పారు. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు దెబ్బతింటాయని, రోజువారి జీవితాలకు, పర్యావరణానికి విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రపంచంలో మిగతా ప్రాంతాలతో పోలిస్తే ఆర్కిటిక్ ప్రాంతం వేగంగా వేడెక్కే ప్రమాదం కనిపిస్తోంది. రాబోయే ఐదేళ్లలో ఇక్కడ మంచు చాలావరకు కరిగిపోతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

దక్షిణాసియాలో 2023లో మినహా గత కొన్నేళ్లలో మంచి వర్షాలే కురిశాయి. ఇక్కడ 2025 నుంచి 2029 దాకా సాధారణ కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని భావిస్తున్నట్లు ప్రపంచ వాతావరణ సంస్థ వెల్లడించింది. కొన్ని సీజన్లలో మాత్రం వర్షాలు పడకపోవచ్చని తెలియజేసింది. ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు పెరగడం వాతావరణ పరిస్థితుల్లో తీవ్ర మార్పులకు, తుపాన్లు, కరువులకు దారి తీస్తుందని కార్నెల్ యూనివర్సిటీకి చెందిన వాతావరణ శాస్త్రవేత్త నటాలీ మహోవాల్డ్ చెప్పారు. ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ భూమిపై మనుషులు ఎక్కువగా ప్రాణాలు కోల్పోతుంటారని స్పష్టంచేశారు.

# యూఎస్ కల.. వీసా ఎలా?

హైదరాబాద్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలు భారతీయ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలవర పెడుతున్నాయి. స్టూడెంట్ వీసాలకు ఇంటర్వ్యూలను తాత్కాలికంగా నిలిపివేయాలని కాన్సులేట్ అధికారులను అగ్రదేశం ఆదేశించడం ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్న వారిని గందరగోళానికి గురి చేస్తోంది. తమ దేశంలోని కొన్ని యూనివర్సిటీల్లో ఉగ్రవాద సమర్థనీయ చర్యలున్నాయని అమెరికా ప్రభుత్వం అనుమానిస్తుండటమే ప్రస్తుత పరిస్థితికి కారణమని అంటున్నారు. అమెరికా రావాలనుకునే ప్రతి విద్యార్థి సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించాలని అధికారులకు అమెరికా ఆదేశాలు ఇచ్చింది. దీని పర్యవసానాలు ఎలా ఉంటాయోనని అమెరికా వెళ్లాలనుకునే భారతీయ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి మరీ వీసా కోసం సిద్ధమైతే అమెరికా ప్రభుత్వం నుంచి రోజుకో నిర్ణయం వెలువడుతోందని కంగారు పడుతున్నారు. అయితే అమెరికా నిర్ణయాలు భారతీయ విద్యార్థులకు పెద్దగా ఇబ్బంది కల్గించవని ప్రవాస భారతీయులు అంటున్నారు. కానీ అమెరికా ఈ ఏడాది 41 శాతం విద్యార్థి వీసాలను తిరస్కరించింది. ఇందులో భారతీయుల వీసాలు 38 శాతం ఉండటం గమనార్హం. కాగా ఇప్పటికే వీసా ఇంటర్వ్యూకు తేదీ ఖరారైన వారిని అనుమతించాలని అమెరికా సూచించడం ఆయా విద్యార్థులకు ఊరటనిస్తోంది.

ఈ ఏడాది ఇప్పటికి 6 వేల మందికి తిరస్కరణ: భారత్ నుంచి ప్రతి ఏటా 7 లక్షల మంది విదేశీ విద్యకు వెళు న్నారు. ఇందులో 3 లక్షల మంది అమెరికా దేశానికే వెళ్తున్నారు. చదువు కోసం ఆ దేశానికి మన విద్యార్థులు ప్రతి ఏటా రూ.లక్ష కోట్లు చెల్లిస్తున్నారని భారత విదేశీ మంత్రిత్వ శాఖ తెలిపింది. అమెరికన్ యూనివర్సిటీలు ఆగస్టు%–%డిసెంబర్, జనవరి%–%మే సెమిస్టర్లకు రెండుసార్లు ప్రవేశాలు కల్పిస్తాయి. మనవారు మొదటి సెమిస్టర్‌రే ఎంపిక చేసుకుంటారు. దీంతో ఆరు నెలల ముందు నుంచే వీసా కోసం ప్రయత్నిస్తారు. విద్యార్థులకు ఎఫ్1 వీసా ఇస్తారు. దీన్ని నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా అంటారు. అమెరికాలో ఫుల్ టైం విద్యకు ఇది అవకాశం కల్పిస్తుంది. కాగా 2023లో 1.03 లక్షల మంది భారతీయ విద్యార్థులకు వీసాలు ఇచ్చినట్టు బ్యూరో ఆఫ్ కాన్సులేట్ అఫైర్స్ నెలవారీ నివేదిక పేర్కొంది. అయితే 2023%–%24లో ఎఫ్1 వీసాలను భారీగా తగ్గించారు. ప్రపంచ వ్యాప్తంగా 6.79 లక్షల మంది దరఖాస్తు చేస్తే ఇందులో 2.79 లక్షలు అప్లికేషన్లను అమెరికన్ కాన్సులేట్‌లు తిరస్కరించాయి. 2024 తొలి 9 నెలల్లోనే భారతీయ విద్యార్థులు 38 శాతం మందికి అమెరికా వీసాలు తిరస్కరించింది. ఈ ఏడాది తొలి సెమిస్టర్ కోసం దాదాపు 78 వేల మంది వీసా కోసం దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు 24 వేల మందికి ఇంటర్వ్యూ తేదీలు వచ్చాయి. కొందరి ఇంటర్వ్యూలు జరిగాయి. ఇందులో 6 వేల మంది వివిధ కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యారు. ఇక 54 వేలమంది ఇంటర్వ్యూ తేదీల కోసం ఎదురుచూస్తున్నారు.



**అలాంటి వారిని అడ్డుకునేందుకే..**


అమెరికన్ కాన్సులేట్ వర్గాలు, కన్సల్టెన్సీ సంస్థలు, ప్రవాస భారతీయుల నుంచి సేకరించిన వివరాల ప్రకారం.. వీసాల విషయంలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలన్నదే అమెరికా ఆలోచన. ఉద్రిక్తతతలు, అసాంఘిక కార్యకలాపాలు, సంఘ విద్రోహ శక్తులతో సంబంధాలున్న వారిని తమ దేశంలోకి రాకుండా చేయాలని ఆ దేశం భావిస్తోంది. ఈ క్రమంలోనే విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను పరిశీలిస్తోంది. అమెరికా వెళ్ళే ముందు వారు ఎవరిని సంప్రదిస్తున్నారు? వారి నేపథ్యం ఏమిటి? ఎక్కడ ఉండాలనుకుంటున్నారు? ఎవరితో ఉండాలనే ఆలోచనలో ఉన్నారు? ఏ కన్సల్టెన్సీని ఎంపిక చేసుకుంటున్నారు? ఆ కన్సల్టెన్సీ ద్వారా గతంలో ఎంతమందిని పంపారు? వాళ్ళ నేపథ్యం ఏమిటి? ఇలాంటి వివరాలు అమెరికా కన్సల్టెన్సీ వర్గాలు సేకరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికాలో ఉన్న తమ స్నేహితులు, బంధువులకు..అనుమానించదగ్గ వ్యక్తులు, రెడ్ లిస్ట్‌లో ఉన్న దేశాల వారితో సంబంధం ఉంటే మరింత లోతుగా పరిశీలించే అవకాశం ఉంది.

**భారతీయ విద్యార్థులకు ఇబ్బంది లేదు!**

ప్రస్తుతానికి భారతీయ విద్యార్థులకు పెద్దగా ఇబ్బందులెదురయ్యే అవకాశం లేదని కన్సల్టెన్సీల ప్రతినిధులు, విదేశీ విద్యకు సంబంధించిన నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి అమెరికా కొన్ని దేశాలపైనే దృష్టి పెట్టిందని అంటున్నారు. తమ దేశానికి వస్తున్న 41 దేశాల విద్యార్థులను కేటగిరీలుగా విభజించింది. రెడ్ కేటగిరీలో అమెరికాకు అత్యంత ప్రమాదకరంగా భావిస్తున్న దేశాలను చేర్చారు. ఇంకా చెప్పాలంటే ఇస్లాం వాదంతో అమెరికాకు వ్యతిరేకంగా ఉన్న ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, లిబియాతో పాటు భూటాన్, క్యూబా సహా 11 దేశాలున్నాయి. ఉగ్రవాద ప్రేరేపిత, ఆర్థిక ఆంక్షలు విధించిన దేశాలతో వాణిజ్య మైత్రి కొనసాగిస్తున్న 10 దేశాలను ఆరంజ్ కేటగిరీలో చేర్చారు. ఈ కేటగిరీలో పాకిస్తాన్, రష్యా సహా పది దేశాలున్నాయి. వీటిపై కొంత సమయం తీసుకుని ఆంక్షలు విధిస్తారు. వైరి పక్ష దేశాలతో సంబంధాలున్నప్పటికీ, హెచ్చరికలు, చర్చల ద్వారా దారికొచ్చే 22 దేశాలను ఎల్లో కేటగిరీలో చేర్చారు. వీటిపై దశల వారీగా ఆంక్షలు పెట్టాలని భావిస్తున్నారు. ఇక భారత్ మిత్ర పక్షంలోనే ఉండటం వల్ల..ఇతరత్రా కారణాలతో తప్ప ఇక్కడి విద్యార్థులకు ఈ తరహా ఇబ్బందులేవీ లేనట్టేనని అంటున్నారు.

## మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం

**ఇంఫాల్:** మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ప్రభుత్వ ఏర్పాటునకు తాము సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తోక్చోమ్ రాధేశ్యామ్ బుధవారం ప్రకటించారు. ఈ మేరకు తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో కలిసి బుధవారం ఆయన ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం రాధేశ్యామ్ మీడియాతో మాట్లాడారు. మొత్తం 44 మంది ఎమ్మెల్యేలు ప్రజాభీష్టం మేరకు మణిపూర్‌లో ప్రభుత్వ ఏర్పాటునకు సిద్ధంగా ఉన్నారు. ఈ విషయాన్ని గవర్నర్‌కు తెలియజేసేందుకు 10 మంది ఇక్కడికి వచ్చాం. అయితే ఈ విషయంలో తుది నిర్ణయం అధిష్టానం చేతుల్లోనే ఉంది" అని స్పష్టం చేశారు. సీఎం అభ్యర్థిపై ఏకాభిప్రాయం కుదిరిందా? అనే ప్రశ్నకు రాధేశ్యామ్ సమాధానం దాటవేశారు. 2023 మేలో మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలతో హింసాత్మక పరిస్థితులు ఏర్పడ్డాయి. దాదాపు 20 నెలలపాటు అవి కొనసాగాయి. ఈ అల్లర్లలో 250 మంది మరణించగా.. వేల మంది మణిపూర్ నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీన సీఎం పదవికి రాజీనామా చేశారు. అయితే.. సీఎం అభ్యర్థిపై రాష్ట్ర పార్టీలో ఏకాభిప్రాయం రాని నేపథ్యంలో రాష్ట్రపతి పాలన వైపే కేంద్రం మొగ్గుచూపింది. దీంతో ఫిబ్రవరి 13వ తేదీ నుంచి రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చింది. మణిపూర్ 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ



32 సీట్లు నెగ్గింది. మొత్తం 60 సీట్లకుగానూ బొర్డర్ మెజారిటీ దక్కించుకున్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ శాసనసభ పదవీకాలం 2027 వరకు ఉంది. అయితే హింస కారణంగా సీఎం రాజీనామాతో.. రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది.

## ఒక్క చేత్తో చప్పట్లు కొట్టలేం



న్యూఢిల్లీ

ఒక్క చేత్తో చప్పట్లు కొట్టలేమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. అత్యాచారానికి గురైనట్లు చెబుతున్న 40 ఏళ్ల మహిళ చిన్నపిల్ల కాదని పేర్కొంది. ఆమె అంగీకారంతోనే లైంగిక చర్య జరిగిట్లు పరోక్షంగా వెల్లడించింది. అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 23 ఏళ్ల సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌కు న్యాయస్థానం బుధవారం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అతడిని అరెస్టు చేసి, జైల్లో పెట్టి తొమ్మిది నెలలు గడుస్తున్నా పోలీసులు అభియోగాలు నమోదు చేయలేదని, అందుకే మధ్యంతర బెయిల్ ఇస్తున్నట్లు పేర్కొంది. ఆ మహిళ ఆ యువకుడిని ఇష్టపూర్వకంగానే కలిస్తే అతడిపై రేప్ కేసు ఎలా నమోదు చేస్తారని ఢిల్లీ పోలీసులను జస్టిస్ బి.బి.నాగరత్న, జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఆమె అతడితో ఏడుసార్లు జమ్మూకశ్మీర్‌కు వెళ్లిందని, అతడిపై సెక్షన్ కింద 376 కింద కేసు పెట్టడం సరైంది కాదని పేర్కొంది. ఈ కేసులో సదరు మహిళ దుస్తుల వ్యాపారం చేస్తున్నారు. తమ దుస్తుల బ్రాండ్ ప్రచారం కోసం సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అయిన యువకుడిని సంప్రదించారు. క్రమంగా వారిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. తనను మభ్యపెట్టి అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఆ మహిళ ఫిర్యాదు చేయగా, ఢిల్లీ పోలీసులు కేసు నమోదుచేశారు. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని యువకుడు కోరగా, ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. దాంతో అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. మధ్యంతర బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశాడు. సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించింది. అయితే, బెయిల్‌పై బయట ఉన్నప్పుడు ఈ మహిళను కలవొద్దని షరతు విధించింది.

## రైతన్నలకు 'మద్దతు'

-మొదటిపేజీ తరువాయి

ఉత్పత్తిని భారీగా పెంచే దిశగా అన్నదాతలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో కనీస మద్దతు ధరను కేంద్రం పెంచినట్లు తెలుస్తోంది. దేశీయంగా ఉత్పత్తిని పెంచాలని, విదేశాల నుంచి దిగుమతులపై ఆధారపడడాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని ప్రభుత్వం ఇప్పటికే లక్ష్యంగా నిర్దేశించుకుంది. కేబినెట్ కమిటీ సమావేశం వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర పెంచడంతోపాటు రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ సిఫార్సుల మేరకు గత 11 ఏళ్లలో పంటలకు ఎంఎస్పీని భారీగా పెంచినట్లు గుర్తుచేశారు. ఈ ఖరీఫ్‌లో వరిధాన్యం(గ్రేడ్%–%ఏ) మద్దతు ధరను రూ.69 పెంచినట్లు చెప్పారు. ఈ పెంపుతో క్వింటాల్ వరిధాన్యం ధర రూ.2,389కు చేరినట్లు వెల్లడించారు. ఎంఎస్పీ కోసం కేంద్ర ప్రభుత్వం ఈసారి రూ.2.70 లక్షల కోట్లు కేటాయించినట్లు స్పష్టంచేశారు. పంటల సగటు ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రెట్లు మద్దతు ధర నిర్ణయించినట్లు అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు.

## వేడుకగా బ్యూటీ విత్ చారిటీ




హైదరాబాద్

ప్రపంచ సుందరి అంటే అత్యంత అందమైన అమ్మాయనే కాదు.. అంతకు మించిన మానవీయ విలువలున్న హృదయం, స్ఫూర్తిదాయక వ్యక్తిత్వం అని మిస్ వరల్డ్ వేదిక నినదిస్తోంది. బుధవారం హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్ వేదికగా నిర్వహించిన 'హార్ట్ ఆఫ్ గోల్డ్'చారిటీ ఈవెంట్ అలాంటి వ్యక్తిత్వాలను, మనస్సులను ప్రతిబింబించింది. మిస్ వరల్డ్ పోటీదారులతో నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమం ద్వారా.. ఫార్చ్యూన్ హాస్పిటాలిటీ, సుదీక్ష ఎస్టేట్స్ సంస్థల సహకారంతో ప్రభుత్వ బాలసదన్‌లకు చెందిన 200 మంది అనాథ పిల్లలకు ఏడాది పాటు సహాయం చేసేందుకు స్పాన్సర్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రకటించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక్కో చిన్నారికి పాఠ్య పుస్తకాలు, పోషకాహారం, ప్రోటీన్ పౌడర్, సప్లిమెంట్లు, నెలవారీ రేషన్ సరఫరా, దుస్తులు, స్వెటర్లు, రెయిన్ కోట్లు, డ్రెస్సులు, స్కూల్ కిట్లు (స్కూల్ బ్యాగ్‌లు, వాటర్ బాటిళ్లు, టిఫిన్ బాక్సులు), టాయిలెట్రీలు, డిజిటల్ వాచ్‌లు, విద్యా సంబంధిత ఆట బొమ్మలు, వ్యక్తిగత వస్తువుల కోసం ట్రాలీ బ్యాగ్‌లతో కూడిన ఒక్కొక్కటి దాదాపు రూ.25 వేల విలువైన 200 కిట్లను చిన్నారులకు అందించి సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచింది. ఐసీడీఎస్ బాలసదన్‌ల చిన్నారులకు మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు కిట్‌లు అందించడంతో పాటు ఆ చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఆ పసి హృదయాల సంతోషాన్ని, బాధను పంచుకున్నారు. కష్టాలను అధిగమించి తమలాగే ప్రపంచ వేదికలపై ప్రత్యేకతను చాటుకునేలా ఎదగాలంటే చదువొక్కటే మార్గమని, ఆ దారిలో విశ్వాన్ని చదివేయొచ్చనే సందేశాన్ని తెలియజేశారు. పిల్లలు అడిగిన పలు ప్రశ్నలకు 'థింక్ బిగ్, థింక్ డిఫరెంట్.. అచీవ్ గోల్స్'అంటూ స్ఫూర్తిదాయక సందేశాన్ని ఇచ్చారు. కాగా 200 మంది విద్యార్థులకు కిట్లతో పాటు ఏడాది పాటు అన్ని విధాలా సహకరించేందుకువ వీలుగా రూ.2 కోట్ల చెక్కును మిస్ వరల్డ్ క్రిస్టినా చేతుల మీదుగా దాతలు అందజేశారు. విక్టోరియా మెమోరియల్ పాఠశాల పూర్తిస్థాయి పునరుద్ధరణకు కూడా దాతలు ముందుకు వచ్చారు.

**తెలుగు పాటలకు స్టెప్పులేస్తూ..**

వికారాబాద్, నారాయణపేట జిల్లాల ప్రభుత్వ ఐసీడీఎస్ బాలసదన్‌లలోని అనాథ చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లను కలిసే అవకాశం చిన్నారులకు కల్పించాలని ప్రభుత్వం ప్రత్యేకంగా 'హార్ట్ ఆఫ్ గోల్డ్'పేరిట ఈ చారిటీ కార్యక్రమాన్ని చేపట్టింది. కాగా మిస్ వరల్డ్ పోటీదారులు చిన్నారులతో ముచ్చటిస్తూ, వారితో కలిసి ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ ఉల్లాసంగా గడిపారు. చిన్నారులను తమ ఒడిలో కూర్చోబెట్టుకొని సెల్ఫీలు, వీడియోలు తీసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. మిస్ వరల్డ్ పోటీదారుల్లో చాలవరకు సామాజిక సేవలో ఉన్నవారు కాబట్టి ఈ పసి హృదయాలతో ఆత్మీయంగా ముచ్చటించారు. లైవ్ బ్యాండ్ అందించిన సంగీతానికి, తెలుగు పాటలకు వారు చిన్నారులతో కలిసి నృత్యం చేయడం హైలెట్‌గా నిలిచింది. కొందరైతే చిన్నారుల దగ్గర స్టెప్స్ నేర్చుకుని మరీ నర్తించారు.

# ఆహారపు అలవాట్లపై అవగాహన ఏదీ?



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. ప్రతి ఒక్కరూ వారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారు. మనిషి బతకడానికి తిండి అత్యవసరం. అయితే తిన్న తిండి జీర్ణం కావడం అతి ముఖ్యం. అందుకే ఎలాంటి ఆహారం తినాలి? ఎంత తినాలి? అదెంత శుభ్రంగా ఉండాలి? ఉప్పు, కారం వంటి వాటితో పాటు ఎంత మోతాదులో ఆహారం తీసుకోవాలి? అనే అంశాలపై కనీస అవగాహన ఉండి తీరాలి. ఆరోగ్యానికి ఆహారమే పునాది. రోజును ఆరోగ్యకరమైన అల్పాహారంతో ప్రారంభించాలి. చాలావరకు జబ్బులకు గతి తప్పిన ఆహార అలవాట్లే కారణం. భోజనం చేసేటప్పుడు ప్రశాంతంగా ఉండాలి. భోజనం మీదే దృష్టి పెట్టి, రుచిని ఆస్వాదిస్తూ తినాలి. బాగా నములుతూ, నెమ్మదిగా తినాలి. పూర్తిగా నమలి తింటే ఆహారం బాగా జీర్ణమై, పోషకాలు సరిగా ఒంట పడతాయి. ఆహారంలో ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు అన్నీ సమతులంగా ఉండేలా చూసుకోవాలి. రోజుకు 400 గ్రాముల పండ్లు, కూరగాయలు తినాలన్నది ప్రపంచ ఆరోగ్యసంస్థ సిఫారసు. వీటిల్లో 150 గ్రాముల పండ్లు, 250 గ్రాములు కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. మనిషి ఆరోగ్యం జీర్ణ వ్యవస్థపై ఆధారపడి ఉంటుంది. కొవ్వు పదార్థాలు కాకుండా, ఎక్కువగా పీచు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలి. తద్వారా జీర్ణ క్రియ సమస్యలు మటుమాయం అవుతాయి. గుండె, ఎముకల ఆరోగ్యం, శరీరంలోని మిగిలిన భాగాల ఆరోగ్యాన్ని కాపాడు కోవడం వెనుక జీర్ణ వ్యవస్థ పనితీరు చాలా ముఖ్యం. ఆరోగ్యం మన చేతుల్లో ఉండాలంటే , జీర్ణవ్యవస్థలో ప్రధానమైన కాలేయం ను జాగ్రత్త గా కాపాడు కోవాలి. జీర్ణ వ్యవస్థలో వచ్చే మార్పుల ద్వారా

గ్యాస్ట్రో ఇంటెస్టినల్ సమస్యల వల్ల గుండె మంట, కడుపు నొప్పి, అతిసారం, కడుపు ఉబ్బరం, వికారం, వాంతులు కలిగే అవకాశం ఉంటుంది. చిరు తిండ్లు, ఘాటైన ఆహారం అధిక కెఫిన్, పంచదార సేవనం, తదితర అనారోగ్యకరమైన ఆహారం వల్ల ఉదర నాళంలో సమస్యలు వస్తాయి. అధిక కొవ్వుతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల పేగుల గీతలలో మార్పులు కలిగించి ఉదర నాళంలో కణితులు ఏర్పడే అవకాశం కలుగుతుంది. ఎక్కువగా పీచు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల, ఐబిడి, హెమరాయి, మలబద్ధం కలిగిన వ్యాధులను నివారించ వీలు కలుగుతుంది. తీసుకునే ఆహారంలో సరిపడా ప్రొటీన్ ఉండేలా, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. జీర్ణ వ్యవస్థ ప్రక్రియను తగ్గించే అధిక కొవ్వు కలిగిన ఆహారాన్ని పరిమితం చేసుకోవాలి. వంటకాల్లో ఆలివ్ ఆయిల్ను వినియోగించడం చేయాలి. ఆహారం జీర్ణం కావడానికి సమయం ప్రకారం ఆహారాన్ని తీసుకోవడం అతి ముఖ్యం. పసిరకలు, పానిక్రియాస్ సమస్యలతో పాటు మలబద్దకం, మలంలో రక్తం రావడం, కొలన్ క్యాన్సర్ వంటి సమస్యలు, జీర్ణ సంబంధిత ఇబ్బందులు తరుచూ వస్తుంటాయి. పొగ తాగడం, మద్యపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలి. నిరంతర ఒత్తిడి వల్ల కూడా అల్సర్ రావడానికి అవకాశాలు ఉంటాయి. మామూలుగా త్రేన్పులు వచ్చినా, అపాన వాయువులు ఎక్కువగా వచ్చినా గ్యాస్ట్రిక్ సమస్య ఏర్పడిందని అనుకోవడం, అలా ప్రపంచంలో గ్యాస్ట్రిక్ నివారణకు ఏటా రూ లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నారు. దోసకాయలు, పుచ్చకాయ, మామిడి మొదలైన పండ్లలో నీరు ఉంటుంది. ఈ పండ్లు అవయవాలను, జీర్ణ వ్యవస్థను శుభ్రపరచ డానికి సహాయ పడతాయి. ఆహారంలో వీలైనంత ఎక్కువ తాజా పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు ఉండాలి. సమతుల్య భోజనం తినడానికి ప్రయత్నించాలి. రుచిగా ఉందని అతిగా తినకుండా చూసుకోవాలి. గింజలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. చిరుతిండి, కృత్రిమ మధుర పదార్థాలు, రంగులు లేదా అధిక చక్కెరను కలిగి ఉన్న అధిక ప్రాసెస్ చేసిన ఆహారాలను నివారించాలి. మానసిక ఒత్తిడి... గుండె సమస్య నుండి జీర్ణ సమస్యల వరకు అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఒత్తిడి స్థాయిల క్రమబద్దీకణకు వ్యాయామం, ధ్యానం, యోగా, ఇష్టపడేదాన్ని చేయడం, శరీరంపై ఒత్తిడి వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను తగ్గించడంలో సహాయపడతాయి.

# హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రగామి పృథ్వీరాజ్

పృథ్వీరాజ్ కపూర్ భారతీయ థియేటర్ కు ఆద్యుడు. హిందీ సినీ పరిశ్రమలో పేరొందిన నటుడు. కపూర్ వంశ పితామహుడు, ఆయనకు సంబంధించి ఐదు తరాలు హిందీ సినిమా రంగం (బాలీవుడ్) లో నటించడం విశేషం. పృథ్వీరాజ్ 1906, నవంబరు 3న పాకిస్తాన్ లోని లయాల్‌పూర్ వద్ద (ఇప్పుడు ఫైసలాబాద్) ఉన్న సముంద్రీలో మధ్య తరగతి, హిందూ ఖత్రి కుటుంబంలో జన్మించాడు. పృథ్వీరాజ్ పంజాబీ, హిందీ భాషలు మాట్లాడేవాడు. కపూర్ కుటుంబం పంజాబీ హిందూ మూలానికి చెందిన కుటుంబం. పృథ్వీరాజ్ కపూర్ ఈ కుటుంబం నుంచి మొట్టమొదటి సినిమా నటుడు. పాకిస్థానీ పంజాబ్ లోని సముంద్రి పట్టణంలో 1906లో జన్మించారు పృథ్వీరాజ్. ఆయన తండ్రి బసవేశ్వరనాథ్ కపూర్ పేష్వార్ లో భారత ఇంపీరియల్ పోలీస్ శాఖలో పోలీసు అధికారిగా పనిచేశాడు. పృథ్వీరాజ్ తాత సముంద్రి పట్టణానికి తహశీల్దారుగా వ్యవహరించేవారు. తన స్వస్థలమైన లిల్లాపూర్, పెషావర్లలో థియేటర్ ఆర్టిస్ట్ గా తన నటనా వృత్తిని ప్రారంభించాడు. 1928 లో, పృథ్వీరాజ్ తన అత్త నుండి అరువు తెచ్చుకున్న కొంత డబ్బుతో బొంబాయికి (ఇప్పుడు ముంబై) వెళ్లి ఇంపీరియల్ ఫిల్మ్ కంపెనీలో చేరాడు. సంస్థలో సినిమాల్లో చిన్న పాత్రలు చేయడం ప్రారంభించాడు. 1929 లో కపూర్ తన మూడవ చిత్రం సినిమా గర్ల్ లో మొదటి ప్రధాన పాత్రను పొందాడు. దో ధారి తల్వార్ , షేర్-ఎ-అరా బి మరియు ప్రిన్స్ విజయ కుమార్ వంటి తొమ్మిది నిశ్శబ్ద చిత్రాలలో పృథ్వీరాజ్ నటించాడు. 1931 లో, భారత దేశంలో మొట్టమొదటి టాకీ, "ఆలం అరా" విడుదలైంది. ఆ చారిత్రక చిత్రంలో కపూర్ సహాయక పాత్ర పోషించాడు. ప్రఖ్యాత థియేటర్ నటుడిగా, పృథ్వీరాజ్ బ్రిటిష్ ప్లేహౌస్ అయిన గ్రాంట్ ఆండర్సన్ థియేటర్ కంపెనీలో చేరాడు. ఆయన చేరిన వెంటనే కంపెనీ ఇంగ్లాండ్ కు మారింది. 1946 లో, పృథ్వీరాజ్ కపూర్ పృథ్వీ థియేటర్స్ అనే థియేటర్ సంస్థను స్థాపించాడు, పృథ్వీరాజ్ పృథ్వీ థియేటర్లలో పెట్టుబడులు పెట్టాడు, ఇది భారతదేశం అంతటా చిరస్మరణీయమైన ప్రదర్శనలను అందించింది. ఆ నాటకాలు అత్యంత ప్రభావవంతమైనవి. భారత స్వాతంత్ర్య ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడానికి యువతను ప్రేరేపించాయి. 16 సంవత్సరాల కాలంలో థియేటర్ 2,662 ప్రదర్శనలను ప్రదర్శించింది. ఇందులో పృథ్వీరాజ్ ప్రధాన నటుడిగా నటించాడు. 1996 లో, థియేటర్ యొక్క గోల్డెన్ జూబ్లీలో, ఇండియన్ పోస్ట్ రెండు రూపాయల పోస్టల్ స్టాంప్‌ను జారీ చేసింది. భారతీయ సినిమా 100 సంవత్సరాల సందర్భంగా, మరొక తపాలా బిళ్ళను ఇండియా పోస్ట్ 3 మే 2013 న విడుదల చేసింది. ఆయన ప్రసిద్ధ నాటకాల్లో ఒకటైన ఒక ముస్లిం మరియు హిందూ స్నేహితుడి కథ, 13 ఏప్రిల్ 1947 న ప్రారంభమైన "పఠాన్" నాటకం. అది ముంబైలో దాదాపు 600 సార్లు వేదికపై ప్రదర్శించ బడింది. 1950 దశాబ్దం చివరి నాటికి, ట్రావెలింగ్ థియేటర్ యుగం, సినిమా ప్రభావ కారణంగా అంతిమ దశకు చేరుకుంది. క్రమంగా పృథ్వీ థియేటర్ కార్యకలాపాలను నిలిపి వేసాడు. తన సొంత కుమారులతో సహా చిత్ర నిర్మాతల నుండి అప్పుడప్పుడు ఆఫర్లను అంగీకరించాడు. తన కుమారుడు రాజ్ కపూర్ తో కలిసి 1951 చిత్రం అవారాలో కనిపించాడు. తరువాత, పృథ్వీ థియేటర్ ఇండియన్ షేక్స్పియర్ థియేటర్ సంస్థ "షేక్స్పియెర్నా" తో విలీనం అయ్యింది. సంస్థ 5 నవంబర్ 1978 న ముంబైలో పృథ్వీ థియేటర్ ప్రారంభోత్సవంతో శాశ్వత గృహాన్ని పొందింది. ఆయన చిత్రాలలో ఒకటి, కల్ ఆజ్ అవుర్ కల్ , కపూర్ కుటుంబానికి చెందిన మూడు తరాలు – కుమారుడు రాజ్ కపూర్, మనవడు రణధీర్ కపూర్ మరియు పృథ్వీరాజ్. పృథ్వీరాజ్ తండ్రి, దేవాన్ బాషేశ్వర్నాథ్ కపూర్ కూడా రాజ్ కపూర్ చిత్రం అవారాలో అతిధి పాత్రలో నటించారు.పృథ్వీరాజ్ ముగ్గురు కుమారులు రాజ్ కపూర్, షమ్మీ కపూర్, శశి కపూర్ లు గొప్ప నటులే. భారతీయ సినిమా చరిత్రలో రాజ్ కపూర్ ను "ది గ్రేటెస్ట్ షోమాన్"గా అభివర్ణిస్తారు. రాజ్ కపూర్ బాలీవుడ్ లో ప్రసిద్ధ నటుడే గాక, నిర్మాత, దర్శకునిగా కూడా మంచి కృషి చేశాడు. రాజ్ కపూర్ కుమారులు రణధీర్ కపూర్, రిషి కపూర్ లు బాలీవుడ్ లో మంచి నటులుగా గుర్తింపు తెచ్చుకోగా, చిన్న కుమారుడు రాజీవ్ కపూర్ మాత్రం అంతగా రాణించలేదు. శశి కపూర్ కుమార్తె సంజన కపూర్ కూడా నటిగా మంచి గుర్తింపే తెచ్చుకున్నది. కానీ ఆమె చాలా తక్కువ సినిమాల్లో నటించింది. రణధీర్ కపూర్ నటి బబితాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు కరిష్మా కపూర్, కరీనా కపూర్. ఇద్దరు బాలీవుడ్ లో బాగా రాణించినవారే. కరీనా మాత్రం ఇప్పటికి టాప్ హీరోయిన్ గా కొనసాగుతున్నది. రిషి కపూర్ నటి నీతూ సింగ్ ను వివాహం చేసుకున్నాడు. రణబీర్ కపూర్ వీరి కుమారుడే. బాలీవుడ్ లో అగ్ర కథానాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందాడు రణబీర్.రాజకపూర్ కూతురు రితుకపూర్, రంజన్ నందల కుమారుడు నిఖిల్ నంద– అమితాబ్ బచ్చన్, జయ బచ్చన్ ల కుమార్తె శ్వేత బచ్చన్ ను వివాహం చేసుకున్నాడు. అలా కపూర్ కుటుంబం భారత దేశంలో ఐదు తరాల సినీ కళాకారులను కలిగి ఉన్న ఏకైక కుటుంబంగా మిగిలి పోయింది.. ఆలం ఆరా (1931) (భారత మొదటి టాకీ సినిమా)బీ విద్యాపతి (1937)బీ సికందర్ (1941)బీ ఆవారా (1951)బీ ఆనంద్ మఠ్ (1952)బీ పర్దేశీ (1957)బీ మొఘల్ ఎ ఆజం (1960) (అక్బర్ చక్రవర్తి పాత్ర)బీ జిందగీ (1964)బీ ధాకూ మంగళ్.సింగ్ (1966)బీ హీర్ రాంఝా (1970)బీ కల్ ఆజ్ ఔర్ కల్ (1971)బీ సాక్షాత్కార – (కన్నడ) (1971)బీ తదితరాల్లో భిన్నమైన పాత్రలలో ప్రతిభ కనబరిచిన నటునిగా గుర్తింపు పొందాడు. ఆయన పంజాబీ చిత్రాలలో నానక్ దుఖియా సబ్ సంసార్ (1970) మరియు మేలే మిత్రాన్ దే (1972) లలో కూడా నటించాడు. మొఘల్ ఎ ఆజం (1960)లో అక్బర్ పాత్ర మరువ లేనిది. 1954 లో ఆయనకు సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ , మరియు 1969 లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డులను ప్రదానం చేసింది. ఎనిమిదేళ్ల పాటు నామినేటెడ్ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగాడు. 1972 మే 29న (వయసు 70) మరణించాడు. పృథ్వీరాజ్ కు కుమారులు షంషేర్ రాజ్ (షమ్మీ) మరియు బల్బీర్ రాజ్ (శశి) (వారు ప్రసిద్ధ నటులు, చిత్ర నిర్మాతలుగా మారారు), కుమార్తె ఉర్మిలా సియాల్. ఆయన 1949%-% రాష్ట్రపతి మెడల్‌బీ 1954%-% సంగీత నాటక అకాడమీబీ ఫెలోషిప్. (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1956- సంగీత నాటక అకాడమీ అవార్డు (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1969%-% భారత ప్రభుత్వం నుండి పద్మభూషణ్ అవార్డులను అందు కున్నారు. ఆయనకు మరణానంతరం 1971 సంవత్సరానికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది.

# పర్వతారోహణకు పెరుగుతున్న ఆదరణ

1953 న్యూజీలాండ్కు చెందిన 'సర్ ఎడ్మండ్ హిల్లరీ', నేపాల్కు చెందిన 'టెన్సింగ్ నారే షెర్పా' ద్వయం తొలిసారి అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ పర్వాతాన్ని అధిరోహించి పర్వతారోహణ క్రీడా ప్రపంచ చరిత్రలో రికార్డు సృష్టించారు. 2008లో ప్రఖ్యాత పర్వతారోహకులు ఎడ్మండ్ హిల్లరీ తుది శ్వాస విడిచిన వేళ ఈ చారిత్రాత్మక ఘటనకు గుర్తుగా 29 మే 2008 నుంచి నేపాల్ ప్రభుత్వం 'అంతర్జాతీయ ఎత్తైన ఎవరెస్టు పర్వతం సముద్ర మట్టానికి 8,848, 86 మీటర్ల (29,031.7 " అడుగులు) ఎత్తున ఉన్నది. మౌంట్ ఎవరెస్టు పర్వతాన్ని నేపాలీలు 'సగరమతా' అని అలాగే టిబెటన్లు 'చోమోలున్గమా' పర్వతమని పిలుస్తారు. 1830- 43 శ్రీ మధ్య తొలిసారి సర్వే చేసిన భారత సర్వేయర్ జనరల్ 'సర్ జార్జ్ ఎవరెస్ట్' ఈ పర్వతాన్ని గుర్తించారు. వారి స్మారకార్థం ఈ పర్వతానికి 'ఎవరెస్ట్' అని నామకరణం చేశారు. అంతర్జాతీయ ఎవరెస్ట్ దినం వేదికగా పర్వతారోహకులు, ఔత్సాహిక పర్యాటక సంస్థలు పర్వతారోహణ క్రీడ పట్ల అవగాహన కల్పిస్తూ సదస్సులు, కార్యశాలలు ప్రదర్శనలు, ఆసక్తికర పోటీలు నిర్వహిస్తారు. హిమాలయాల్లోని 'మహాలంగూర్ హిమల్' సబ్-రేంజ్లో అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం చైనా-నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. ఎవరెస్ట్ పర్వతారోహణలో ప్రతికూల వాతావరణం, బలమైన గాలులు, అవలాంచ్ ప్రమాదాలు, అల్టిట్యూడ్ సిక్నెస్, మంచు చెరియలు విరిగి పడడం లాంటి ప్రాణాంతక ప్రమాదాలు ఉ 1 ఎవరెస్ట్ దినం' జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచంలోనే అత్యంత ఒటాయి. 2019 గణాంకాల ప్రకారం 306కు పైగా ఎవరెస్ట్ పర్వతారోహకులు అధిరోహించాలనే ప్రయత్నాలలో ప్రాణాలు విడవడం, అలాంటి సాహసికుల పార్థివ దేహాలు ఆ మంచు కొండల్లోనే కలవడం జరిగింది. ఆక్సిజన్ బాటిల్ వెంట ఉ న్నప్పటికీ పర్వతారోహకులు వాంతులు, అలసట, వికారం, హిమఘాతం (ఫ్రోస్టైట్), అల్పోష్ణస్థితి లాంటి పలు అనారోగ్యాల పాలు అవుతారు. పర్వతారోహణాన్ని పూర్తి చేసి గర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగా జరుగుతుంది. నేటి వరకు 4,042 మంది పర్వతారోహకులు ఎవరెస్టు అధిరోహించగా, అందులో 635 మంది మహిళలు కూడా ఉన్నారు. పర్వతారోహణకు అనేక మాసాల శిక్షణ, తయారీ మరియు సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుంది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించుటకు దాదాపు 65,000 డాలర్ల రుసుము, ఖరీదైన పరికరాలు అవసరం అవుతాయి. ఎవరెస్ట్ పర్వతాన్ని అత్యధికంగా 21 సార్లు అధికోహించిన రికార్డును 'అపా షెర్పా' మరియు 'పుర్బా షెర్పా'లు దక్కించుకున్నారు. ప్రతి ఏటా మే, సెప్టెంబర్ మాసాలు ఎవరెస్టు ఎక్కడానికి అనువైన సీజన్లుగా గుర్తించారు. పర్వతారోహకులకు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వరకు 19 రోజులు, అక్కడి నుండి ఎవరెస్ట్ శిఖరాగ్రానికి దాదాపు 40 రోజుల సమయం పడుతుంది. ప్రతి ఏటా దాదాపు 800 మంది ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహిస్తున్నారు. ఎన్ని అవాంతరాలు, ప్రతికూలతలు ఎదురైన పర్వతారోహకులు ఎవరెస్ట్ లాంటి అత్యంత ఎత్తైన మంచు పర్వతాన్ని అధిరోహించాలని తపన పడడం అభినందనీయం. ప్రాణాలకు తెగించి సాహసం చేసే పర్వతారోహణ సాహస వీరులకు శుభాకాంక్షలు తెలియజేద్దాం, ఆ క్రీడ పట్ల యువతను ప్రోత్సహిద్దాం.

# ముందే రగిలిన ఎన్నికల వేడి

బీహార్ 18వ శాసనసభకు వచ్చే అక్టోబర్ -నవంబర్‌లో జరిగే ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు సమాయత్తమై అప్పుడే రణభేరి మ్రోగించాయి. భారత్‌లో 13.1 కోట్ల జనాభాతో రెండో పెద్ద రాష్ట్రంగా ఉన్న బీహార్‌లో సామాజిక న్యాయం, కులాల ప్రభావం అధికం. ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాద స్థావరాల విధ్వంసానికి దాడులు జరిపిన తర్వాత నేరుగా బీహార్‌కు వచ్చి మధుబని బహిరంగసభలో ప్రసంగించారు. మళ్ళీ ఈ నెల 29-, 30వ తేదీలలో బీహార్‌లో పర్యటించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నారు. దీనిని శాసనసభ ఎన్నికలకు ప్రధాని మోడీ ఎంతో ప్రాధాన్యం ఇస్తున్న సంగతి స్పష్టమవుతోంది. ఆర్‌జెడి అధినేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ కూడా శాసనసభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సంప్రదాయంగా మద్దతు ఇచ్చే యాదవ, ముస్లిం వర్గాలనేగాక మహిళలు, వ్యాపారులు, అత్యంత వెనుకబడిన వర్గాలను మహా కూటమి వైపు ఆకట్టుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల పాట్నాలో ఆర్‌జెడి ఇబిసి విభాగం ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తూ నితీశ్ కుమార్ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ పాలనలో అత్యంత వెనుకబడిన కులాల వారెవరూ బాగుపడలేదని, బాగుపపడింది కుటుంబమేనని నిప్పులు చెరిగారు. ఇబిసిలు బాగుపడాలి అంటే మహాకూటమిని అధికారంలోకి తెచ్చి తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని వక్తలు పిలుపు ఇచ్చా రు. ఇబిసిలకు భద్రత, గౌరవం, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, నేరాల నుండి, నేరస్థుల నుండి రక్షణ కల్పిస్తామని, అవమా నించిన వారిని కఠినంగా శిక్షిస్తామని తేజస్వి హామీ ఇచ్చారు. తన తండ్రి లాలూప్రసాద్ యాదవ్ ఆటవిక పాలన సాగించారని, శాంతి భద్రతలు లేవనే విమర్శలను తిప్పికొడుతూ సామాజిక న్యాయం జరిగింది ఆర్‌జెడి పాలనలోనేనని తేజస్వి గుర్తుచేశారు. ఆర్‌జెడికి దూరంగా ఉన్న అగ్రవర్ణాలను కూడా ఆకట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఏప్రిల్ నెలాఖరున పాట్నాలో వైశ్యుల భారీ ర్యాలీ నిర్వహించారు. 16వ శతాబ్దినాటి వైశ్య ప్రముఖనేత భామాషా జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించి తేజస్వి వైశ్యులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. వైశ్యులు ఎంతో పరిశ్రమించి ఎన్నో సంస్థలు స్థాపించి వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ బీహార్ పురోభివృద్ధికి తోడ్పడుతున్నారని తేజస్వి కొనియాడారు. 2022 ఆగస్టు నుండి 2024 ఆగస్టు వరకు తాను బీహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రూ. 50 వేల కోట్ల కొత్త పెట్టుబడులు తెచ్చి లక్షలాది ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని తేజస్వి గుర్తు చేశారు. 2020 శాసన సభ ఎన్నికల్లో హోరాహోరీగా తలపడినా బిసిలు అధికంగా ఉన్న 15 స్థానాలను ఆర్‌జెడి కోల్పోయింది. అందుకే సంప్రదాయ ఓటర్లు గాక ఇతర సామాజిక వర్గాల మద్దతును కూడగట్టుకుంటేనే విజయం సాధ్యమనే వాస్తవాన్ని గుర్తించి తేజస్వి ఇబిసిలు, అగ్రవర్ణాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల ఆర్‌జెడికి ఓటు బ్యాంకుగా ఉన్న యాదవ ముస్లిం వర్గాల్లో అసంతృప్తి రేగుతుందేమో ననే ఆందోళన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అదీగాక తేజస్వి మొదట మహాకూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్ తదితర పార్టీల మధ్య ఈ అంశాలపైనేగాక సీట్ల పంపిణీలో ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంది. బీహార్‌లో అంత బలం లేని కాంగ్రెస్ పార్టీ పట్టుపట్టి 70 స్థానాలు తీసుకుని వాటిలో కేవలం 19 స్థానాల్లో గెలుపొందిన ది. కాగా సిపిఎంఎల్ పార్టీ 19 స్థానాల్లో పోటీచేసి 12 స్థానాలు గెలిచి సత్తా చాటింది. ఒకప్పుడు బీహార్‌లో గణనీయంగా బలం కలిగిన సిపిఐ ప్రాభవం కోల్పోయినా 2 స్థానాలు, సిపిఎం 2 స్థానాలు, ఒక స్వతంత్రుడు గెలిచారు. గత ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమిలో ఉండి 13 స్థానాలకు పోటీ చేసిన వికాస్ శీలు ఇన్ సాన పార్టీ ఈసారి మహా కూటమిలో చేరినందున ఆ పార్టీకి నాలుగైదు స్థానాలు అయినా ఇవ్వక తప్పదు. కాంగ్రెస్ పోటీ చేసే స్థానాలను 50కి తగ్గించు కోవాలని ఒప్పించడం తేజస్వికి సవాలే. 2020 ఎన్నికలలో బిజెపి, జెడియు పార్టీలు ఎన్‌డిఎగా పోటీ చేసి 125 స్థానాలు గెలిచి మళ్ళీ నితీష్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మహా కూటమి 110 స్థానాలు గెలవగా అందులో 144 స్థానాలకు పోటీ చేసిన ఆర్‌జెడి 75 స్థానాలు గెలిచి తేజస్వి ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఎన్‌డిఎకు 37.26 శాతం ఓట్లు రాగా, మహా కూటమికి 37.23 శాతం ఓటు అంటే కేవలం 0.3 మాత్రమే తక్కువగా వచ్చాయి. బిజెపికి 19.46 శాతం, మజ్లిస్ పార్టీ ఉత్తర బీహార్ 'సీమాంచల్ ప్రాంతంలో పోటీ చేసి 5 స్థానాలు గెలిచి మహా కూటమిని దెబ్బతీసి ఎన్‌డిఎ గెలిచేలా చేసింది చిరాగ్ పా స్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ సొంతంగా 54 స్థానాల్లో బరిలోకి దిగి 25 స్థానాల్లో జెడియు గెలుపును దెబ్బతీసింది. జెడియును తగ్గించడానికి ఇది కమలనాథులు పన్నిన కుతంత్రం అనే విమర్శలు గమనార్హం. అందుకే జెడియు స్థానాలు 43కు తగ్గాయి. ఇన్నాళ్లూ దూరంగా ఉన్న నితీశ్ కుమారుడు నిశాంత్ ఇప్పుడు తన తండ్రికి ముఖ్యమంత్రిగా మరో అవకాశం ఇవ్వాలని మోడీని కోరుతున్నారు. ఈసారి గెలిస్తే బిజెపికే ముఖ్యమంత్రి పదవి అని కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. నితీశ్ కుమార్‌కు కేంద్రంలో పదవి ఇచ్చి బిజెపి నేతకు సిఎం పదవి ఇస్తారని అంటున్నారు. అది నిజం కాకపోతే 35 యేళ్ళ తేజస్వి కి, 73 యేళ్ల నితీశ్ కు పోటీ జరిగితే బీహార్ ప్రజలు ఎవరిని గెలిపిస్తారు అనేది ఆసక్తికరంగా ఉంది. బీహార్ సామాజిక స్వరూ పాన్ని పరిశీలిస్తే అగ్రవర్ణాలు 16 శాతం కాగా, బిసిలు 27 శాతం, అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతం, దళితులు దాదాపు 20 శాతం, ముస్లింలు 17 శాతం, యాదవ్‌లు 14 శాతం ఉన్నారు. బీహార్‌లో నెలకు 6 వేల కంటే ఆదాయం గలవారు 34 శాతం ఉన్నారు. చంద్రగుప్తుడు, అశోకుడు యేలిన మౌర్యసామ్రాజ్య వైభవం, గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు వంటి మహాత్ములు జన్మించిన పుణ్యభూమి, ఒకప్పుడు నలందా వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు యెంతో వైభవంగా విల'సిల్లిన' చారిత్రక భూమి స్వాతంత్ర్యం లభించి 77 ఏళ్లు గడిచినా ఇంకా వెనుకబడి ఉండటం విచారకరం. అపార మానవ వనరుల వినియోగానికి కులమత ,ప్రాంతీయ ధోరణులు లేకుండా అభివృద్ధే ఏకోన్ముఖంగా. నడిపే దక్షత గల నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం.

# తుర్క కాశ కార్మికులకు అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందచేసిన- బడేసాబ్

**సంస్థాన్ నారాయణపూర్, మే 28( సూర్య ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ/రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ హైదారాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి వినతి పత్రం అందజేశారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో బడేసాబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి తుర్క కాశ కార్మికులు కీలక పాత్ర పోషించించారనీ ప్రజా పాలనలోనైన మా కార్మికుల సమస్యల్ని ప్రభుత్వం గుర్తించి తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అతి పేదరికంలో మగ్గుతున్న కార్మికులు ఎవరైనా ఉన్నారు అంటే అది తుర్క కాశ కార్మికులే అని అన్నారు.మండే ఎండలో బ్రతకలేక బండలు కొట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు కేటాయించబోతున్న తరుణంలో గూడు లేని అతి పేదరికంలో మగ్గుతు దౌర్భాగ్య స్థితిలో ఉన్న తుర్క కాశ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి అని తుర్క కాశ కార్మికులకు ఇండ్లు కట్టించి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపాలని కోరడం జరిగింది. రాబోయే రోజుల్లో శాసన సభ సమావేశాలలో తుర్క కాశ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా కార్మికుల పక్షాన నిలబడి మీ గొంతు బలంగా వినిపించాలి అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి విజ్ఞప్తి చేశారు.అనంతరం



పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రంలో తుర్క కాశ కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలు,ప్రతి పేద కార్మిక కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి కార్మికుల జీవితాలలో సంతోషాలు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని, బడేసాబ్ కి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ తదితరులు పాల్గొన్నారు.

# 30న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి





**తుర్కపల్లి, మే 28(క్రైమ్ మిర్రర్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పనిచేస్తున్న కార్మికులకు వారం వారము కూలీ డబ్బులు ఎంత వస్తున్నదో తెలవకపోతే ఎట్లా అని అధికారులను ప్రశ్నించారు. పేస్లిపులు ఇవ్వకపోవడం, జాబ్ కార్డులో రాయకపోవడంతో ఉపాధి హామీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా వారం వారం ఎన్ని డబ్బులు వస్తున్నాయో కార్మికులకు తెలియజేయాలని డిమాండ్ చేసినారు. కార్మికులు త్రాగడానికి గ్రామపంచాయతీల ద్వారా నీళ్లు ఇవ్వాలని ఉన్న జిల్లా వ్యాప్తంగా 99% గ్రామాలలో నీళ్లు అందించడం లేదని అన్నారు. కార్మికులు పనిచేస్తే కేవలం 150 నుంచి 200 రూపాయలు దాటడం లేదని ప్రభుత్వం నిర్ణయించిన కనీస కూలీ 307 రూపాయలన్నా కోలతలతో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30న ఉపాధి హామీ కార్మికులకు 600 కూలీ కోసం, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కోసం, పట్టణాలలో ఉపాధి హామీ పనులను పెట్టాలని, పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంటు, పని ప్రదేశంలో మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, గతంలో పనిచేసి పేర్లు తొలగించిన వారిని, నూతనంగా దరఖాస్తు పెట్టుకున్న వారికి జాబ్ కార్డులు ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోతే 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వేతనాలు పెంచాలని, వాచర్లను సీనియర్ మేట్లను గుర్తించి అవకాశమున్న కాడ ఫీల్డ్ అసిస్టెంట్లుగా పెట్టాలని డిమాండ్స్ తో నిర్వహిస్తున్న ధర్నాలు ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగిర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య, రైతు సంఘం మండల నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల నాయకులు గడ్డమీది నర్సింహ, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్.కే శాంద్ పాషా, కార్మికులు పుట్ట మమత, పాముల మంగ, గుండెబోయిన మల్లయ్య, అండాలు, లక్ష్మి, భాగ్యమ్మ, లావణ్య, భార్గవి, అనసూయ, వాణి, నరసయ్య, మౌనిక, లలిత, సక్కుబాయి, మంజుల, వరలక్ష్మి, విజయ, రేణుక, బుచమ్మ, భాగ్యలక్ష్మి, కిష్టమ్మ, జ్యోతి, వెంకటయ్య, సవిత, కవిత, అరుణ, చంద్రమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# దళితులు సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూమికి పట్టా దారు పాసుబుక్కులు ఇవ్వాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక**






**భువనగిరి, మే 28( సూర్య ప్రతినిధి):** హన్మాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లోని 15 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకుంటున్న14 దళిత (మాదిగ) కుటుంబాలకు వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టాదారు పాసుబుక్కుల సాధన కమిటి ఆధ్వర్యంలో భువనగిరి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసిన అనంతరం తహశీల్దార్ యన్. అంజిరెడ్డి కి మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ భువనగిరి మండల పరిధిలోని హన్మామాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 87లోని 15 ఎకరాల 12 గుంటల భూమిని గత 60, 70 సంవత్సరాలుగా 14 దళిత కుటుంబాలు ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకొని బతుకు తున్నారని అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు అనేకమార్లు ప్రభుత్వ అధికారులకు, స్థానిక శాసనసభ్యులకు, మంత్రులకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని, సేద్యం చేసుకున్నట్లు రికార్డులో పేర్లు నమోదు చేయాలని దరఖాస్తులు పెట్టుకొని ఆఫీసులో చుట్టూ తిరుగుతున్నా నేటికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఆ భూమిని చదును చేయడానికి వేలాది రూపాలు ఖర్చు చేశారని, బాయి తవ్వి వ్యవసాయం కూడా చేశారని అన్నారు. ఇప్పటికి ప్రతి సంవత్సరం పత్తి, కంది, పెసర్లు, జొన్న, సజ్జలు, ఉలవలు పండిస్తున్నారని అన్నారు. ఆ భూముల మీద ఆధారపడి 14 కుటుంబాలు 36 మంది ఉన్నారని ఇప్పటికైనా కబ్జా కాలంలో, కాస్త కాలంలో పేర్లు నమోదు చేసి వారందరికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ భూమి చుట్టుపక్కల ఉన్న వారు ఆ భూమిని ఆక్రమించుకుంటున్నారని ఆక్రమ దారుల నుండి ఆ భూమిని కాపాడి సర్వే చేసి హద్దురాళ్ళు కూడా పెట్టాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో జియంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, పట్టాదారు పాసుబుక్కుల సాధన కమిటీ కన్వీనర్ మూడుగుల బాల్ రాజు, కో- కన్వీనర్ మూడుగుల పరమేష్, సాగుదారులు మూడుగుల బాల్ నర్సింహ, మూడుగుల రమేష్ , మూడుగుల ఉపేందర్, బుచ్చాల కొండలు, బండారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ ఆసుపత్రిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సతీమణి కాన్పు









**ఖమ్మం (సూర్య ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్.తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపిన వైద్యులు.చాలకాలంగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లోనే పరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్ సతీమణి శ్రద్ధ జితేష్ పాటిల్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యంపై నమ్మకం పెంచిన కలెక్టర్ దంపతులు.

## తెలంగాణ సాహితీ సౌరభం సురవరం

### 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు.



**సూర్య వనపర్తి ప్రతినిధి :** తెలంగాణ ప్రజల గొంతుకై నినదించిన తెలంగాణ సాహితీ సౌరభం సురవరం ప్రతాపరెడ్డి అని సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని బుధవారం సురవరం ప్రతాపరెడ్డి 130వ జయంతి వేడుకలను సురవరం ప్రతాపరెడ్డి వనపర్తి ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో గల సురవరం ప్రతాపరెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి బహుబాషా కోవిదుడని, నిజాం నిరంకుశ పాలనపై అలుపెరుగని పోరాటం చేశాడని అన్నారు. పత్రికా సంపాదకుడిగా, స్వాతంత్ర సమర యోధుడిగా, కవిగా, రచయితగా తెలంగాణ ప్రజలను చైతన్యపరిచి తనదైన ముద్ర వేసుకున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాక్షి దినపత్రిక జిల్లా ఇన్చార్జ్ బొలెమోని రమేష్, సూర్య పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కొండన్న యాదవ్, విజయ క్రాంతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పికిలి రాము, స్వేచ్ఛ పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ యాదిరెడ్డి, తెలుగు ప్రభ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మహమ్మద్ ఖలీల్, జిల్లా రిపోర్టర్లు గంధం దినేష్, కుమార్, శేఖర్ యాదవ్, పురుషోత్తం, గోపాలకృష్ణ, - న్యూస్ తరుణ్, ఫోటోగ్రాఫర్ అంజి పాల్గొన్నారు.

## ఎన్టీ రామారావు సేవలు మరువలేనివి


### ఘనంగా ఎన్టీ రామారావు 102 వ పుట్టినరోజు వేడుకలు





**సంస్థాన్ నారాయణపుర్, మే 28( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో ఎన్టీఆర్ 102 వ పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జ్,ఎన్నికల పరిశీలకులు అంజి రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు గోస్ కొండ వెంకటేశం, శ్రీపతి రామ్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు మైల గోపాల్ రెడ్డి,కోలను వేణుగోపాల్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు కుందారపు యాదయ్య విచ్చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీ రామారావు గతంలో చేసిన సేవలను ప్రజలలోకి తీసుకెళ్లి తెలుగుదేశం అభివృద్ధికి పాటుపడాలని కొనియాడారు. రాష్ట్రంలో రానున్నది తెలుగుదేశం పార్టీ అని ప్రజలకు ఎన్టీ రామారావు చేసిన కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాటేపల్లి వెంకటేశం,మండల కార్యదర్శి కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి అంజయ్య వివిధ మండలాల నాయకులు జగదీష్,వావిళ్ళ సత్తయ్య, ముత్యాల బిక్షపతి, మల్లారెడ్డి,కడ్తల స్వామి, బొల్లేపల్లి భగవంత, నీళ్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షం పడితే చాలు రోడ్డు మొత్తం చిత్తడే పట్టించుకోని అధికారులు

**మద్దూర్, మే 28:-** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని రేణివట్ల గ్రామంలో వర్షం పడితే చాలు రోడ్డు మొత్తం చిత్తడే ఎస్సీ కాలనీ మైసమ్మ గుడి నుంచి దాసరి రాములు ఇంటి వరకు రోడ్డు మొత్తం బురదమయం కావడంతో బాటసారులు నడవలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు కాలనీలో పరిస్థితి ఇదే విధంగా ఉందని గ్రామస్తులు తెలిపారు సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేయాలని పలువురు కోరుతున్నారు.


## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేసిన అధికారులు



**మద్దూర్, మే 28:-** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని వాల్య నాయక్ తాండ, బోనీడు గ్రామాలలో బుధవారం రోజు కొత్తపల్లి మండల అధికారులు ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు వేశారు. అనంతరం హౌసింగ్ డిఇ హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 60 గజాలకు మాత్రమే ముగ్గు వేస్తామని ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు తెలియజేశారు. మొదటి విడతలో అర్హులైన వారికి రెండో విడతలో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎంపీడీవో నరసింహారెడ్డి పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు

ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి...
నందమూరి యువసేన నాయకులు
దేప శ్యాంసుందర్ ముదిరాజ్



**చౌటుప్పల్, మే 28( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల దండు మల్కాపురం గ్రామంలో శ్యాంసుందర్ నివాసంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలుగురాజకీయాల్లో ప్రభంజనం సృష్టించిన మహోన్నత వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు అని అన్నారు.తెలుగు ప్రజల గుర్తింపు విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ ప్రజా సంక్షేమం,రాజకీయ,సినిమా సాంస్కృతిక రంగాల్లో వారు చేసిన కృషి,కోట్లాది హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది అన్నారు ఈ కార్యక్రమంలో పబ్బు శ్రీనివాస్ గౌడ్,సిలువేరు భిక్షపతి,రాచర్ల భద్రయ్య,అప్పిసు లింగస్వామి,చందుపట్ల సాయి నేత,పాల్గొన్నారు

## మదనలాల్ అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్



**ఖమ్మం (సూర్య ప్రతినిధి)** మాజీ ఎమ్మెల్యే బానోత్ మదనలాల్ అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర.వైరా మాజి శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ అంత్యక్రియలు రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో నిర్వహించారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మదన్ లాల్ పార్థివాదేహానికి బీఆర్ఎస్ పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాడే మోసి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# ఎర్ర వాగు వంతెన పనులు వేగవంతం చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**సూర్య, మంచిర్యాల జిల్లా (ప్రతినిధి) :** ఎర్ర వాగు వంతెన పనులు వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. బుధవారం నెల తాసిల్దార్ మహేంద్రనాథ్ కలిసి వెన్నెల మండలంలో నిర్వహిస్తున్న ఎర్ర వాగు పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం వస్తున్న దృశ్య వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం జంగల్పేట, కొత్తగూడెం గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులకు చెప్పారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే పథకం ఫలాలు అందేవిధంగా జాబితా రూపకల్పన చేసినట్లు వెల్లడించారు. ఈ ప్రాంతంలో అటవీ శాఖ అభ్యంతరం చెబుతున్న భూములను పరిశీలించి వాటికి సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు. అనంతరం జోగాపూర్, ఆవుడం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన గోనెసంచులు, టార్ పళ్ళు



సమకూర్చినట్లు చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వారికి కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దేవేందర్రెడ్డి, ఎస్.ఐ., మండల పంచాయతీ అధికారి, ఎ.పి.ఓ., ఎ.పి.ఎం., ఆర్.ఐ., కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 6 వాసాలమర్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక




సభ స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**తుర్కపల్లి, మే 28( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో జూన్ 6వ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సంబంధించిన స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో సంబంధిత అధికారుల తో సభ స్థలంలో హెలి ప్యాడ్, సభ స్థలం, పార్కింగ్, స్థలాలను కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 6వ తేదీన తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్ట్ 700కోట్ల తో, మెడికల్ కాలేజ్ 183కొట్లతో, ఇంటిగ్రేటెడ్ స్కూల్ 200కోట్లతో , వేద పాఠశాల 23కోట్ల తో , కొలను పాక, కాల్వపల్లి కల్వర్టులు 15కోట్లతో, మోటకొండూరు మండల ప్రభుత్వ కార్యాల యలు 10కోట్లతో , వేర్ హౌస్ గోదాములు,కు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. జూన్ 6వ తేదీన నిర్వహించే బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, హాజరువుతున్నారని ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం నుండి సుమారు 50 వేల మందితో పెద్ద ఎత్తున్న తరలి వచ్చి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో సభ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు.

## ముదిరాజ్ సంఘం నూతన భవన నిర్మాణానికి శంకు స్థాపన చేసిన నాయకులు

**సంస్థాన్ నారాయణపుర్, మే 28( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిలా సంస్థాన్ నారాయణపుర్ మండలం జనగాం గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన భవన నిర్మాణానికి మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన 500000/- ఐదు లక్షల రూపాయల (ఎస్డిఎఫ్) స్పెషల్ డౌలప్మెంట్ నిధులతో ఈరోజు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కొబ్బరి కాయలు కొట్టి శంకు స్థాపన చేయడం జరిగింది.అనంతరం పలువురు నాయకులు ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నూతన భవన నిర్మాణం పూర్తి అయిన తర్వాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,సీపీఐ సీనియర్ నాయకులు మంచాల సైదులు,మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,ముదిరాజ్ సంఘం కమిటీ అధ్యక్షులు బొద్రబోయిన ఎల్లయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,బక్కతట్ల వెంకటేష్ మంచాల దశరథ, బొద్రబోయిన శంకరయ్య,బొద్రబోయిన శివ, బొద్రబోయిన సత్యనారాయణ,బొద్రబోయిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక దామోదర్ వీర సావర్కర్ 142 వ జయంతి

**చౌటుప్పల్, మే 28( సూర్య ప్రతినిధి):** భారత్ వికాస్ పరిషత్ కొమరం భీమ్ శాఖ చౌటుప్పల్ ఆధ్వర్యంలో వినాయక దామోదర్ వీర సావర్కర్ 142 వ జయంతిని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ బ్రాంచ్ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు మాట్లాడుతూ..భారత స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు హిందూ మహాసభ అధ్యక్షుడు , అనైక్యత, అంటరానితనం, సాంఘిక దురాచారాలతో కష్టాలు పడుతున్న హిందూ సమాజంలోని అసమానతలు రూపుమాపి జాతిని సమైక్యం చేసేందుకు నడుం బిగించిన హిందూ సమాజ సంఘ సంస్కర్త , సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఐక్యత తీసుకురావడానికి సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసి సామాజిక సమరసతకు బాటలు వేసిన ఆద్యుడు,"మతం మారడం జాతీయత మారడంతో సమానం" అని ప్రకటించిన జాతీయవాది. రెండు యావజ్జీవ కారాగార శిక్షలు అనుభవించిన స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు దేశం కోసం కుటుంబాన్ని ఆస్తిని అన్నింటినీ తృణపాయంగా అర్పించిన త్యాగశీలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు చికూరి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు శివకుమార్, పీడీలు లింగయ్య శోభ అనిల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి





## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య

**భువనగిరి,మే 28( సూర్య ప్రతినిధి):** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వము అధికారం చేపట్టిన నాటి నుండి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు రాయితీలు కలిపిస్తూ పేదలకు మాత్రం బారాలు మోపుతున్నారని గ్రామీణ పేదలకు బువ్వ పెడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలకు వ్యతిరేకంగా ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కార్మిక సమస్యలను తెలుసుకొని అనంతరం వారి ఉద్దేశించి అంజయ్య మాట్లాడుతూ మోడీ 11 సంవత్సరాల పాలనలో ప్రజలపైన భారాలు మోపడం తప్ప వారికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. దేశవ్యాప్త పోరాట ఫలితం 2005లో వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి అనేక రకాలైన కొర్రీలు పెడుతూ కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కూలీలకు రోజు కూలీ 600 ఇవ్వమంటే 307 రూపాయలు నిర్ణయించ 150 వందల నుంచి 200 రూపాయలు ఇవ్వడం ఏమిటి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 6 కోట్ల పని దినాలు అవసరం ఉంటే 3 కోట్ల పని దినాలను కల్పించడమేమిటి అని కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. చట్టంలో కార్మికులు తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంటు, మెడికల్ కిట్టు లాంటి మౌలిక సౌకర్యాలు ఉంటే వాటిని అమలు చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేసి కొత్త జాబ్ కార్డులు ఇచ్చి నూతన పనిముట్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని, ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని, చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ 600 ఇవ్వాలని కోరారు. వీటి సాధన కోసం 30వ తేదీన నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ, మాజీ ఎంపిటిసి దయ్యాల లక్ష్మి, కార్మికులు కుమ్మేటి సునీత, సప్పిడి బాలమ్మ, రంగ గంగమ్మ, తోటకూరి లక్ష్మి, ముద్దసాని పద్మ, పన్నాల హరిత, రంగ శోభ, రంగ మనమ్మ, దుర్గం లక్ష్మి, మిరియాల కలమ్మ, దయ్యాల ఉమా, అమ్మగంటి సరిత, దుర్గం బాలమ్మ, సత్తమ్మ, భాగ్యరేఖ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# రాజీనా... విభజనా?






**హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, పార్టీ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కు రాసిన ఆరు పేజీల లేఖ రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ లేఖలో కవిత, బీఆర్ఎస్ ఇటీవల ఎల్కతుర్తిలో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ సభలో కేసీఆర్ ప్రసంగం గురించి సానుకూల, ప్రతికూల అంశాలను పేర్కొన్నారు. బీజేపీని కేవలం రెండు నిమిషాలు మాత్రమే విమర్శించడం, వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు, షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ, వక్ఫ్ సవరణ చట్టం వంటి కీలక అంశాలను ప్రస్తావించకపోవడం వంటి అంశాలను విమర్శించారు. ఈ లేఖ బహిర్గతం కావడం, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కవితను సున్నితంగా మందలించడంతో పార్టీ కేడర్‌లోకి తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయి. ఇలాంటి తరుణంలో తనను విమర్శినివారితో కాంప్రమైజ్ కాని కేసీఆర్.. ఈసారి మాత్రం సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన నిర్ణయాతను తప్పు పట్టేవారు, తన నిర్ణయాలను ధిక్కరించేవారు ఎంతటివారైనా కేసీఆర్ సహించరు. పొమ్మనలేక పొగబెడతారు. ఆలె నరేంద్ర, విజయశాంతి, ఈటల రాజేందర్ వంటివారు ఇందుకు ఉదాహరణ. కానీ, కవిత విషయంలో మాత్రం కేసీఆర్ సానుకూలంగా ఉన్నారు. కుటుంబ సభ్యురాలినే సస్పెండ్ చేస్తే.. పొమ్మనలేక పొగబెడితే క్యాడర్‌లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయన్న ఆందోళన నెలకొంది. దీంతో తనకు ఆత్మలాంటి నేతలు రాజ్యసభ సభ్యుడు రామోదర్‌రావును రాయబారానికి కవిత వద్దకు పంపించారు. సోమవారం సాయంత్రం 6?7 గంటల సమయంలో కవిత ఇంటికి వెళ్లిన దామోదర్‌రావు తన వెంట న్యాయవాదిని కూడా తీసుకెళ్లారు. దామోదర్ రావు, కేసీఆర్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన నేతగా, 'నమస్తే తెలంగాణ' పత్రిక స్థాపనలో కీలక పాత్ర పోషించారు. 2022లో కేసీఆర్ ఆశీస్సులతో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలాంటి నేపథ్యంలో, ఆయన కవితను కలవడం రాజకీయంగా ముఖ్యమైన చర్చలకు దారితీసింది. కేసీఆర్ ఈ సందర్శనకు దామోదర్ రావును పంపించారా లేక ఇది వ్యక్తిగత సందర్శనా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.కవిత లేఖ వెలుగులోకి వచ్చిన తర్వాత, బీఆర్ఎస్‌లో అంతర్గత కలహాలు బయటపడ్డాయి. ఈ లేఖ సమయంలో కేసీఆర్‌కు వారసుడిగా కేటీ.రామారావు (కేటీఆర్)ను ప్రకటించే సూచనలు ఉన్నాయి, ఇది కవితకు అసంతృప్తి కలిగించి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కవిత లేఖలో కేసీఆర్ అప్రాప్యత, పార్టీ క్యాడర్‌తో సంబంధం తగ్గడం వంటి అంశాలను ప్రస్తావించడం ద్వారా, ఆమె తనకు పార్టీలో సరైన స్థానం లభించడం లేదనే సంకేతాలు ఇచ్చినట్లు కనిపిస్తోంది. కేటీఆర్ ఈ లేఖపై స్పందిస్తూ, పార్టీ అంతర్గత విషయాలను బహిరంగంగా చర్చించడం కాకుండా, పార్టీ వేదికల్లోనే పరిష్కరించాలని పేర్కొన్నారుకవిత లేఖ బహిర్గతం కావడం వెనుక ఒక ఉద్దేశపూర్వక రాజకీయ కుట్ర ఉందని కొందరు భావిస్తున్నారు. ఈ లేఖను కవిత బృందం లీక్ చేసి ఉండవచ్చని, లేదా కేసీఆర్ కుటుంబంలోని కొందరు ఆమెను ఒంటరిచేయడానికి ఈ చర్యకు పాల్పడి ఉండవచ్చని ఊహాగానాలు సాగుతున్నాయి. కొన్ని సమాచారాల ప్రకారం, కవితకు షోకాజ్ నోటీసు జారీ చేయడం లేదా పార్టీ నుంచి సస్పెన్షన్‌కు దారితీసే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే, కవిత తన లేఖలో పేర్కొన్న అంశాలు సామాన్య కార్యకర్తల అభిప్రాయాలను ప్రతిబింబిస్తాయని, తనకు వ్యక్తిగత ఎజెండా లేదని స్పష్టం చేశారు.కవిత లేఖలో బీజేపీపై కేసీఆర్ మృదువైన వైఖరిని విమర్శించడం, బీఆర్ఎస్ ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం వంటి అంశాలు, పార్టీ బీజేపీతో సంబంధాలు కలిగి ఉండవచ్చనే ఊహాగానాలకు బలం చేకూర్చాయి. కవిత, ఢిల్లీ మద్యం కేసులో తన అరెస్టును బీజేపీతో ముడిపెడుతూ, ఆ పార్టీపై గట్టిగా విమర్శించాలని కేసీఆర్‌ను కోరారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్, బీజేపీ నేతలు ఈ లేఖను ఉపయోగించుకుని బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలను హైలైట్ చేస్తున్నారు.దామోదర్ రావు సందర్శన, కవిత లేఖ వివాదం బీఆర్ఎస్‌లో రాజీకి దారితీస్తాయా లేక పార్టీలో విభజనకు కారణమవుతాయా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. కొందరు రాజకీయ విశ్లేషకులు, కవిత కాంగ్రెస్‌తో చేతులు కలపవచ్చని లేదా కొత్త పార్టీని స్థాపించవచ్చని ఊహిస్తున్నారు. అయితే, కవిత తన విధేయత కేసీఆర్‌కు ఉందని, పార్టీలో చిన్నపాటి లోపాలను సరిదిద్దితే బీఆర్ఎస్ దీర్ఘకాలం అధికారంలో ఉంటుందని పేర్కొన్నారు.

# దొంగతనాలను అరికట్టి ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :** మణుగూరులో వరుస దొంగతనాలతో కార్మికులు,ప్రజలు హడలెత్తిపోతున్నారని వెంటనే పోలీస్ శాఖ సమర్థత చర్యలు చేపట్టాలని, అలాగే అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని ప్రజలకు, కార్మికులకు, కార్మిక వార్డులకు భరోసా కల్పించాలని కోరుతూ, సామాజిక కార్యకర్త బుధవారం జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ కి వినతిపత్రం అందజేసినట్లు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. పివి కాలనీలో సుమారు ఏడు క్వార్టర్లలో దొంగలు హల్ చల్ చేశారనీ,బంగారం వెండి ఆభరణాలతో పాటు నగదు లక్ష్యంగా దొంగలు చోరీలకు పాల్పడ్డారని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని,ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని పోలీసు శాఖ చోరీ జరిగిన క్వార్టర్లను క్లూస్ టీం తో సందర్శించి ఆధారాలను సేకరించడంతోపాటు బాధితులకు కూడా ధైర్యం చెప్పాలని కోరారు. అలాగే విలువైన వస్తువులు కోల్పోయిన కార్మికులకు న్యాయం చేయాలన్నారు.చోరీకి సొత్తు రికవరీచేసి బాధితులకు న్యాయం చేసే విధంగా యాజమాన్యం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చూడాలనీ, సంతతో పాటు ఇతర ప్రధాన సెంటర్ లలో సీసీ కెమెరాలు విస్తృత పరిచి, పటిష్టమైన ఫెన్సింగ్ నిర్మించి, కార్మిక వాడలను సందర్శించే వారికీ సింగరేణి సెక్యూరిటీ డిపార్ట్మెంట్ నిఘా ఏర్పాటు చేయాలనీ, సింగరేణి సెక్యూరిటీ విభాగం సమన్వయంతో కాలనీలో పెట్రోలింగ్ నిర్వహించాలనీ , పివి కాలనీలోని పోలీస్ కంట్రోల్ రూమ్ పునరుద్ధరించాలనీ, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపట్టాలని బాబురావు ఎస్పీకి వినతి చేశారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**రామడుగు, మే 28( సూర్య ప్రతినిధి)** రామడుగు మండలంలోని అన్ని గ్రామాల్లోని దాదాపు 737 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధికారులతో కలిసి అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవాడి చిరకాల స్వప్నమైన స్వంత ఇంటి నిర్మాణం కోసం గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో సహాయం అందించిన పాపాన పోలేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఈ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా చొప్పదండి నియోజకవర్గంలో గూడు లేని పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత మాదేనని అన్నారు. గత ప్రభుత్వం లాగా ఉన్నోడికే కడుపు నింపే కార్యక్రమాలే కాకుండా ప్రజా ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమం పేద, బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకునే చేస్తున్నామని కాబట్టి మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ మనందరి మంచికోరే కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఉండాలన్నారు. సంక్షేమ పథకాలే కాకుండా మండలంలో అత్యధిక నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని రాబోవు స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో , మండల ప్రత్యేక అధికారి, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంపీఓ, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ మృతికి పలు సంఘాల సంతాపం



**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** గుండెపోటుతో మృతి చెందిన వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కు పలు సంఘాలు సంతాపం ప్రకటించాయి. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపాయి. మదన్ లాల్ మృతి బంజారా జాతికి తీరని లోటు అని ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు పేర్కొన్నాయి. మదన్ లాల్ భౌతికకాయాన్ని సందర్శించి ఆయా సంఘాల నాయకులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. మదన్ లాల్ అంతిమయాత్రలు పాల్గొని తుది వేడుకోలు పలికారు. లంబాడి హక్కుల పోరాట సమితి - నంగారా బేరి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ సర్పంచ్ గా ఎమ్మెల్యేగా మదన్ లాల్ చేసిన సేవలను కొనియాడారు. మదన్ లాల్ భౌతిక కాయ సందర్శనకు టిఆర్ఎస్ అధిష్టానం నుంచి ఎవరు రాకపోవడం విచారకరమన్నారు. మదన్ లాల్ అంతిమయాత్రను అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు.త్వరలో జిల్లా వ్యాప్తంగా మదన్ లాల్ సంస్మరణ సభలను నిర్వాహిస్తామని ప్రకటించారు. నివాళులు అర్పించిన వారిలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ నాయక్ పాలేరు ఇంచార్జ్ వీరన్న నాయక్ బహుజన జేఏసీ నాయకులు నాగేశ్వరరావు నాయక్ సంజీవరావు రవి శ్రీనివాస్ నరేష్ రాము నాగరాజు వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి జిల్లా గౌరవ సలహాదారులు కే. లక్ష్మి నాయకులు బి జ్యోతి త్రివేణి విజయ లలిత సరోజిని కవిత, చందు సుధా తదితరులు ఉన్నారు.

## అందాల భామల వెనుక కథలు

**హైదరాబాద్ :** నిజంగా కొన్ని చెప్పుకోవాలి. కొన్నింటి గురించి ప్రధానంగా చర్చించాలి.. అలాంటిదే ఇది కూడా. మన సమాజం అందాల పోటీలు అంటే 36 - 24 - 36 కొలతలే అనుకుంటుంది. ర్యాంపు వాకులు.. రాత్రిపూట పార్టీలు.. ఆ తర్వాత జరిగే అసాంఘిక కార్యకలాపాలే అని భావించుకుంటుంది.ముమ్మాటికి ఆ భావన తప్పు. అనుకునే విధానం మరింత తప్పు. ఒక సమస్యను బలంగా చాటి చెప్పాలి అంటే.. సమాజం దృష్టికి తీసుకురావాలి అంటే కచ్చితంగా ఒక బలమైన వేదిక అవసరం. అలాంటి వేదిక మిస్ వరల్డ్ పోటీలు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం మిస్ వరల్డ్ పోటీలకు వేదికగా మారింది. కొద్దిరోజుల నుంచి ప్రచారం కూడా భారీగానే చేస్తోంది. అయితే ఇందులో ఏర్పాట్లలో సరైన సమన్వయం లేకపోవడంతో ఇటీవల ఇంగ్లాండ్ కంటెస్టెంట్ చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. వాటిని కాస్త పక్కన పెడితే.. అందాల పోటీలలో పాల్గొనే సుందరీ మణులు పడుతున్న ఇబ్బందులు.. వారు ఇక్కడదాకా రావడానికి కల్పించిన చాలా భిన్నమైనవి.. వారు తమ ఎదుర్కొన్న కష్టాలు.. పడిన బాధలు చెబుతుంటే హృదయం ద్రవించిపోతుంది.అందాల పోటీలకు వచ్చిన ఓ వనిత చెప్పిన తన కథ నిజంగా బాధేసింది. ఆటవిక ఆచారాల నుంచి తనను తాను కాపాడుకుంది. ఉన్నంత ధైర్యంతో.. మూడాచారాలపై ఎడతెగని పోరాటం చేస్తోంది. దీనిపై ఆమెకు అనేక బెదిరింపులు ఎదురయ్యాయి. చంపేస్తామనే హెచ్చరికలు కూడా వచ్చాయి. అయినప్పటికీ ఆమె వాటిని ధైర్యంగా ఎదుర్కొంది. తన సమస్యను ప్రపంచం ముందు గట్టిగా చెప్పాలని నిర్ణయించుకుంది. అందువల్లే అందాల పోటీలను ఒక వేదికలాగా భావించింది. ఆ వేదిక మీద దాని ఎదుర్కొంటున్న సమస్యను బలంగా చెప్పగలిగింది. అందువల్లే ఆమె ఇక్కడదాకా రాగలిగింది. తనలాంటి అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలను బయటకి వివరించగలిగింది.నిండా 17 సంవత్సరాల వయసు కూడా లేని సందర్భంలో ఓ యువతి అత్యాచారానికి గురైంది. ఆ బాధ నుంచి బయటపడిన తను.. తన దేశంలో జరుగుతున్న ఈ దారుణాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తోంది.



# సూపర్ హీరో కాన్సెప్ట్‌తో 'మిరాయ్'..

'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా వైడ్ గుర్తింపు తెచ్చుకున్న తేజ సజ్జా.. ఇప్పుడు మరోసారి సూపర్ హీరోగా అలరించేందుకు సిద్ధమైపోయాడు. 'మిరాయ్' మూవీతో రాబోతున్నాడు. తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. అలానే మూవీ కొత్త రిలీజ్ తేదీని కూడా ప్రకటించారు. తేజ సజ్జా హీరోగా నటిస్తున్న 'మిరాయ్'లో పవర్‌ఫుల్ విలన్‌గా మంచు మనోజ్ కనిపించబోతున్నాడు. టీజర్ అయితే బందోబస్తుగా ఉంది. ప్రభాస్ 'కల్కి' తరహాలో త్రేతా యుగం, కలియుగం మధ్య ఏదో లింక్ ఉన్నట్లు చూపించారు. విజువల్స్ మాత్రం టాప్ నాచ్ ఉన్నాయి. అలానే లొకేషన్స్ కూడా అదిరిపోయాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్?తో నిర్మించింది. తొలుత అనుకున్నట్లు ఆగస్టు 1న కాకుండా సెప్టెంబరు 5న ఏడు భాషల్లో రిలీజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మరి తేజ సజ్జా ఈసారి హిట్ కొడితే.. పాన్ ఇండియా వైడ్ హీరోగా సెటిలైపోవచ్చు. విలన్‌గా మనోజ్ కూడా అంచనాలు పెంచేలా కనిపించాడు. చివర్లో రాముడి ఎంట్రీ ఉందన్నట్లు చూపించి ఆసక్తి పెంచారనే చెప్పొచ్చు.

## కథ నచ్చడంతో నేనే నిర్మించా: రూపేష్



"ప్రస్తుతం మన సినిమాల్లో స్వచ్ఛమైన ప్రేమను చూపించడం లేదు. మా 'షష్టిపూర్తి' చిత్రంలో కుటుంబ అంశాలతో పాటు అన్ని రకాల భావోద్వేగాలను చూపించాం. అలాగే అందమైన ప్రేమకథ కూడా ఉంది. ఇందులోని పాత్రల్ని చూస్తే తమని తాము చూసుకున్నట్టుగా ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు" అని హీరో%-%నిర్మాత రూపేష్ తెలిపారు. రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో, రూపేష్, ఆకాంక్షా సింగ్ జంటగా నటించిన చిత్రం 'షష్టిపూర్తి'. పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్‌పై రూపేష్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 30న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో రూపేష్ విలేకరులతో మాట్లాడుతూ%-% "షష్టిపూర్తి' కథను రాజేంద్ర ప్రసాద్‌గారి కోసమే పవన్ ప్రభ రాసుకున్నారు. ఆయన కొడుకు పాత్ర కోసం నన్ను సంప్రదించారు. పవన్‌గారు చెప్పిన ఈ కథ బాగా నచ్చడంతో ఈ కథని రాజీ పడకుండా తీయాలనే ఆలోచనతో నేనే నిర్మించాను. ఔట్‌పుట్ చూసుకున్నాక... కథ విన్నప్పుడు కంటే రెండింతల సంతృప్తి కలిగింది. పవన్‌గారు అంత బాగా తెరకెక్కించారు. మా చిత్రానికి ఇళయరాజా, తోట తరణివంటి పెద్ద సాంకేతిక నిపుణులు పని చేయడంతో బడ్జెట్ అనుకున్న దాని కంటే ఎక్కువైంది. అయితే ఆ ఖర్చు అంతా తెరపై కనిపిస్తుంది. మా ఆయి ప్రొడక్షన్స్ అంటే మా అమ్మ ప్రొడక్షన్ అని అర్థం. నేను నటించిన తొలి చిత్రం '22'. అయితే ముందుగా 'షష్టిపూర్తి' విడుదలవుతోంది. '22'ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాం. నా తర్వాతి సినిమాలకు రెండు మూడు కథలు సిద్ధంగా ఉన్నాయి" అని చెప్పారు.



# ఆ సినిమాకి వెళ్తే హీరో కార్తీని థియేటర్ నుండి బయటకు నెట్టేశారా!

సూర్య తమ్ముడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత తనదైన టాలెంట్‌తో మంచి పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకున్నాడు హీరో కార్తి. పరుత్తివీరన్ (2007) సినిమాతో నటుడిగా అడుగుపెట్టిన కార్తీ అంతకముందు మణిరత్నం దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించాడు. కార్తి సినిమాలకి తమిళంలోనే కాక తెలుగులోను మంచి క్రేజ్ ఉంది. ఆయన పలు తెలుగు సినిమాలలోను నటించి మెప్పించాడు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తూ పోతున్నారు కార్తి. ఇప్పుడు ఆయనకి సంబంధించిన ఒక ఆసక్తికరమైన వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. కార్తీకి చిన్నప్పటి నుండి సినిమాలు అంటే చాలా పిచ్చి. ఏ కొత్త సినిమా వచ్చిన వెంటనే చూడాల్సిందే. కాలేజీ రోజుల్లో చదువుకునేటప్పుడు 'రంగీలా' సినిమాని ఎన్నిసార్లు చూశానో లేక్కే లేదు అంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. ఇక ఆ సినిమాలోని తన్హా తన్హా పాటకు ఫిదా అయిపోయి తరుచూ థియేటర్‌కి వెళ్లి ఆ పాటని చూసేవాడట. ఒకసారి టిక్కెట్‌కి డబ్బులు లేకపోవడం వలన దొంగచాటుగా థియేటర్‌కి వెళ్ళాను. నా హడావిడి చూసి థియేటర్ సిబ్బంది టిక్కెట్ అడగడంతో నా దగ్గర లేదని చెప్పాను. దాంతో నన్ను బయటకి గెంటేశారు. అప్పుడు పంతానికి పోయి ఆ నెక్స్ట్ షోకే టిక్కెట్ తీసుకుని మళ్లీ సినిమా చూశా అని తన చిన్ననాటి ఘటనను గుర్తుచేసుకున్నారు కార్తి. కేవలం సినిమా కోసమే కాదు, సంగీతంపై తనకున్న ఇష్టం అలా ఉండేదని కార్తి వెల్లడించారు. ఇక కాలేజీ చదివే రోజుల్లో టికెట్ లేకుండా వెళ్లిన కార్తి, ఇప్పుడు కోలీవుడ్?లో స్టార్ హీరోగా ఓ వెలుగు వెలుగున్నారు. 'ఆవారా' సినిమాతో అదరగొట్టిన కార్తి ఆ తర్వాత 'యుగానికి ఒక్కడు', 'ఊపిరి' 'శకుని', 'ఖాకీ', 'ఖైదీ' సినిమాలతో తనకంటూ ఫ్యాన్ బేస్ ఏర్పర్చుకున్నారు.

## కన్నప్ప నుంచి 'శ్రీకాళహస్తి' ఫుల్ సాంగ్ విడుదల




టాలీవుడ్ నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'కన్నప్ప' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, విడుదలకు నెల రోజుల సమయం మాత్రమే ఉండటంతో ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేశారు మంచు విష్ణు. ఈ నేపథ్యంలోనే సినిమాలోని ఒక ప్రత్యేక భక్తి గీతాన్ని తాజాగా విడుదల చేశారు మేకర్స్. 'కన్నప్ప' చిత్రం నుండి "శ్రీకాళహస్తి" అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ భక్తి గీతానికి ఒక ప్రత్యేక ఆకర్షణ తోడైంది. మంచు విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా ఈ పాటను ఆలపించారు. వారి గాత్రం ఈ పాటకు మరింత ఆధ్యాత్మికతను జోడించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. స్టీఫెన్ దేవస్సీ ఈ పాటకు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ ఆధ్యాత్మిక గీతం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటూ, సినిమాపై అంచనాలను పెంచుతోంది. ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ మరియు అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నిర్మించారు.



# ఆ సినిమా ఎందుకు చేశావ్ అని అడిగారు

బిగ్‌బాస్ 2వ సీజన్‌లో పాల్గొని గుర్తింపు తెచ్చుకున్న నందిని రాయ్.. తర్వాత చాలా సినిమాల్లో నటించింది. కానీ దళపతి విజయ్ 'వారసుడు' చేసి మాత్రం తప్పు చేశానని అంటోంది. అందుకు గల కారణాన్ని కూడా చెప్పుకొచ్చింది. మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈమె.. మిస్ ఆంధ్రప్రదేశ్‌గానూ నిలిచింది. ప్రస్తుతం అడపాదడపా చిత్రాల్లో నటిస్తోంది. ఎక్కువగా బోల్డ్ రోల్స్ చేస్తూ ఫేమస్ అయింది. వారసుడు చిత్రంలో నటించడం గురించి మాట్లాడిన నందిని రాయ్.. 'విజయ్ సర్ 'వారసుడు'లో నాది చిన్న రోల్ కాదు. నెరేషన్ ఇచ్చినప్పుడు ప్రకాశ్ రాజ్ కూతురు పాత్ర, శ్రీకాంత్‌ని రెచ్చగొట్టి అతడి కుటుంబాన్ని విడదీయాలి. ఇదంతా షూటింగ్ కూడా చేశారు. కానీ ఎడిటింగ్‌లో సీన్లన్నీ తీసేశారు. మొత్తంగా చూస్తే మూవీలో 2 నిమిషాలు కూడా లేదు నా పాత్ర. రిలీజ్ తర్వాత ఎందుకు ఈ సినిమా చేశావ్ అనే ప్రశ్నలు వచ్చాయి. ఈ మూవీ చేసినందుకు మాత్రం బాధపడ్డాను. ఇదంతా నేను ఊహించలేదు. ఆ చిత్రం వల్ల నాపై నెగిటివ్ ఇంపాక్ట్ వచ్చింది. వారసుడు తరహా పాత్రలు మళ్లీ చేయను' అని చెప్పుకొచ్చింది. 2011లో '040' అనే తెలుగు సినిమాతో నందిని రాయ్ నటిగా మారింది. సుధీర్ బాబు 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రంలో హీరోయిన్ రోల్ పడింది. కానీ పెద్దగా ఉపయోగపడలేదు. సిల్లీ ఫెలోస్, శివరంజని, సీఎస్ఐ సనాతన్, భాగ్ సాలే తదితర చిత్రాలైతే చేసింది గానీ గుర్తింపు మాత్రం అంతంత మాత్రంగానే వచ్చింది. అలానే తన అనారోగ్య సమస్యల గురించి కూడా నందిని రాయ్ బయటపెట్టింది. గతంలో స్నేహితులతో కలిసి గోవా వెళ్లినప్పుడు బీచ్‌లో ఎంజాయ్ చేస్తున్నా. నీటిలో ఒక గుడ్డ.. నా కాలికి పదేపదే తగులుతూ ఉంది. ఎన్నిసార్లు వదిలినా నా కాలికి చుట్టుకుంది. తీరా తీసి చూస్తే అందులో ఎవరికో చేతబడి చేసి రెండు బొమ్మలు, సూదులు గుచ్చి ఉన్నాయి. పువ్వులు, ఎవరిదో జుట్టు కూడా ఉంది. ఆ షాక్‌తో చాలా డిస్టర్బ్ అయ్యాను. మూడు రోజులు జ్వరంతో బాధపడ్డాను. దాని తర్వాత కొన్ని రోజులు అనారోగ్య సమస్యలు వేధించాయి. చావు మీద భయం వచ్చింది. దీంతో ఇంట్లో నుంచి బయటకు రావడానికి దాదాపు రెండేళ్లు పట్టింది. అప్పుడు సినిమా ఆఫర్స్ వచ్చినా అనారోగ్యం వల్ల చేయలేకపోయాయను. ఆ మూవీస్ చేసుంటే నాకు సక్సెస్ వచ్చి ఉండేదేమో అని భావోద్వేగానికి గురైంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.